ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 27-04-2024 | సంపుటి: 17 | సంచిక: 47 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## భార్య తెచ్చిన "స్త్రీధనం"పై భర్తకు హక్కులేదు

**స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుంది**

**సుప్రీంకోర్టు సంచలన తీర్పు**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 26: భర్తలకు తమ భార్యలు తీసుకు వచ్చిన స్త్రీధనంపై నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆపద సమయాల్లో వాటిని మిగతా 2లో..

## మందా జగన్నాథం నామినేషన్ తిరస్కరణ



నాగర్ కర్నూల్,ఏప్రిల్ 26: నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన మాజీ ఎంపీ మందా జగన్నాథంకు షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. పార్టీ బీఫామ్ సమర్పించకపోవడంతో నామినేషన్‌ను మిగతా 2లో..

### వందశాతం వివిప్యాట్ల లెక్కింపు

# కుదరదు

**పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం**

**ఈవీఎంలను గుడ్డిగా వ్యతిరేకించరాదు**

**అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదుచేయాలి**

**ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి**

**సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు**

**ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం**

**సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 26: వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా మిగతా 2లో..



# సిద్ధంగా ఉండు..

## రాజీనామా లేఖ రెడీగా పెట్టుకో హరీష్‌రావు

ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ

హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం

మోసం చేయాలనుకుంటే.. అమరవీరుల స్థూపం యాదికొస్తది

హరీష్ డ్రామాలపై మండిపడ్డ సిఎం రేవంత్‌రెడ్డి

సోషల్ మీడియా ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్26: మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా మిగతా 2లో..

### వేడెక్కిన తెలంగాణ

# రాజకీయం

రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్‌రావు

గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్

సిఎం రాజీనామాతో రావాలని సవాల్

**ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పలను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.**




హైదరాబాద్,ఏప్రిల్26: బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. మిగతా 12లో..

## నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది.?

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 26: ఒక నిర్దిష్ట నియోజక వర్గంలో నోటా కు అత్యధికంగా ఓట్లు పోలైతే వాటిని రద్దు చేసి తాజాగా ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై మిగతా 2లో..

## ప్రధాని మోడీలో ఓటమి భయం

**వేదికలపై ఏడ్చినా ఆశ్చరపోనక్కర్లేదు**

**దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు**

**కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం**

**కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్**



బిజాపూర్,ఏప్రిల్ 26: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల కాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో..

## కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

ప్రభాకర్‌రావుకు రెడ్‌కార్నర్ జారీచేయలేదు

ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం

ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్26: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మిగతా 12లో..

### ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా

# కాంగ్రెస్

కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది

కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది

కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్26: కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన విమర్శించారు. మిగతా 12లో..

### తెలంగాణలో

# మండుటెండలు

వచ్చే ఐదురోజులు వడగాలులు

గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు

పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ

వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక

**మే నాటికి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని, దీని ఫలితంగా ఉత్తర, మధ్య భారతదేశంలో తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటింది. రాబోయే వారంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు దాదాపుగా 50డిగ్రీలకు చేరే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలేవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది.**



హైదరాబాద్,ఏప్రిల్ 26: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మిగతా 2లో..

## రెండోదశ పోలింగ్ పూర్తి

**ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు**

**త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్**

**మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు**

**ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి**

**ఓటేసిన ప్రముఖులు, క్రికెటర్లు, నటులు, రాజకీయనేతలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 26: దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, మిగతా 12లో..

## అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీ

రాతపరీక్ష ఫలితాలు విడుదల చేసిన కమిషన్

హైదరాబాద్,ఏప్రిల్26: తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలను సర్వీసక కమిషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. రాతపరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ !

బిజెపి 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ.. ఈ అంశంలో కూటమిని టార్గెట్‌చేస్తోంది.ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దానికోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదను పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర' పేరిట ప్రధాని మోడీ విడుదల చేసిన బిజెపి 2024- ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

## నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది.?

మొదటిపేజీ తరువాయి..



ఏప్రిల్ 26న సుప్రీంకోర్టు భారత ఎన్నికల కమిషన్ కు నోటీసు జారీ చేసింది. రచయిత, ప్రేరణాత్మక వక్త శివ్ ఖేరా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంటూ నిబంధనలను రూపొందించాలని కోరింది. నోటా “కల్పిత అభ్యర్థి”గా సరైన, సమర్థవంతమైన ప్రచారాన్ని నిర్ధారించడానికి నిబంధనలను రూపొందించాలని పిల్ కోరింది. ఖేరా తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ, సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడం, ఇతర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎటువంటి ఎన్నికలు లేకుండానే బీజేపీ అభ్యర్థి విజేతగా ప్రకటించిన సందర్భాన్ని ఉదహరించారు. సూరత్‌లో వేరే అభ్యర్థి లేనందున.. అందరూ ఒకే అభ్యర్థి కోసం వెళ్ళవలసి వచ్చిందని పిటిషనర్ అన్నారు. ఒకే అభ్యర్థి ఉన్నప్పటికీ, ఓటరుకు నోటా ఆప్షన్ ఉంది కాబట్టి ఎన్నికలు జరగాలని పిటిషనర్ అన్నారు. “ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో నోటా ఎంపిక అనేది మన ఎన్నికల వ్యవస్థలో ఓటరుకు ఉన్న తిరస్కరించే హక్కు. ప్రస్తుత కాలంలో పౌరులు తిరస్కరించే హక్కుగా నోటాను పరిగణిస్తారు” అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మంచి అభ్యర్థులను నిలబెట్టేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడమే నోటా ఆలోచన, ఉద్దేశమని పిటిషనర్ పేర్కొన్నారు. ఒక నియోజకవర్గంలో దాదాపు అన్ని అభ్యర్థుల క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్న సందర్భాలు చూస్తూనే ఉన్నామని.. అప్పుడు ఓటరు చేతిలో నోటా ఒక శక్తివంతమైన ఆయుధమని పిటిషన్‌లో తెలిపారు. ఎన్నికల సంఘం నోటాను చెల్లుబాటయ్యే అభ్యర్థిగా పరిగణించడంలో విఫలమైందని.. ప్రజాస్వామ్య పాలనలో నోటా చాలా అవసరమని.. వాస్తవానికి నోటా చెల్లుబాటయ్యే ఎంపిక అని ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిల్‌పై నోటీసు జారీ చేస్తూ, “ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కూడా. దీనిపై ఎన్నికల సంఘం ఏమి చెబుతుందో చూద్దాం” అని పేర్కొంది.

# తెలంగాణలో మండుటెండలు

మొదటిపేజీ తరువాయి..

వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,



రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

## ప్రధాని మోడీలో ఓటమి భయం

మొదటిపేజీ తరువాయి..

ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని



నరేంద్ర మోడీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోడీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోడీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్నిసార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చ్ లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోడీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

# సిద్ధంగా ఉండు..

మొదటిపేజీ తరువాయి..

రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీశ్‌రావు మోసానికి కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉ




ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు.

రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే పయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్ఎస్ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

## హైకోర్టు తీర్పుపై సుప్రీంలో కలకత్తా ప్రభుత్వం పిటిషన్

కలకత్తా,ఏప్రిల్26:
సార్వత్రిక ఎన్నికల ముందు సందేశ్‌ఖాలీ ఘటన పశ్చిమబెంగాల్‌ను ఎంతగా కుదిపేసిందో అందరికీ తెలిసిందే. ఆందోళనలు, నిరసనలతో పశ్చిమబెంగాల్ అట్టుడికింది.తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్.. భూకబ్జాలు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని సందేశ్‌ఖాలీ మహిళలు ఆరోపించారు. పెద్ద ఎత్తున నిరసనలు కూడా చేపట్టారు. దీనికి బీజేపీ కూడా సపోర్టుగా నిలిచింది. నిందితుడ్ని అరెస్ట్ చేయాలని బీజేపీ నిరసనలు చేపట్టింది. మొత్తానికి కోర్టు ఆదేశాలతో పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అయితే ఈ కేసును సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు వెలువరించింది. తాజాగా హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యాజ్యాన్ని ఏప్రిల్ 29న న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారించనుంది.భూకబ్జాలు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని టీఎంసీ నేత షాజహాన్‌పై మహిళలు ఆరోపణలు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. తర్వాత బీజేపీ రంగంలోకి దిగి మహిళలకు మద్దతు నిలిచి నిరసనలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఆందోళనలు చేపట్టారు. అనంతరం పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ కలకత్తా హైకోర్టు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పోలీసులు%ా% నిందితుడ్ని సీబీఐ అధికారులకు అప్పగించారు. ఇదిలా ఉంటే బెంగాల్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ.. బాధిత మహిళలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతేకాకుండా మోడీ ఆవేదన కూడా వ్యక్తం చేశారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై.. ఇండియా కూటమిపై ప్రధాని ధ్వజమెత్తారు. ఇంత ఘోరం జరిగితే.. ఇండియా కూటమి పార్టీలు ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. ఇక దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో సందేశ్‌ఖాలీ బాధిత మహిళకు బీజేపీ టికెట్ ఇచ్చి బరిలో నిలబెట్టింది.

## భార్య తెచ్చిన “స్త్రీధనం”పై భర్తకు హక్కులేదు

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగించినప్పటికీ, అది స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుందని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. ఒక మహిళ పోగొట్టుకున్న బంగారానికి బదులుగా రూ.25 లక్షలు చెల్లించాలని ఒక వ్యక్తిని కోర్టు ఆదేశించింది. భర్తలు తమ భార్యలకు 'స్త్రీ ధన్'ని తిరిగి ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను ఎత్తి చూపింది. తన వివాహం సమయంలో తన కుటుంబం 89 సవర్ల బంగారం గిఫ్టుగా ఇచ్చిందని, తన తండ్రి రూ. 2 లక్షల చెక్కుని తన భర్త బహుమతిగా ఇచ్చారని మహిళ



పేర్కొంది. అయితే, తన బంగారు ఆభరణాలన్నింటిని తన భర్త స్వాధీనం చేసుకుని, భద్రపరిచే నెపంతో అతని తల్లికి ఇచ్చాడని చెప్పింది. అయితే, తన భర్త, అత్తగారు వారి ఆర్థిక సమస్యలను తీర్చుకోవడానికి తన బంగారాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంది.2011లో కుటుంబ న్యాయస్థానం ఈ కేసును విచారించి మహిళ బంగారు ఆభరణాలని భర్త, అతని తల్లి దుర్వినియోగం చేశారని సదరు మహిళకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అయితే, మహిళ తన వాదనల్ని రుజువు చేయలేదని పేర్కొంటూ కేరళ హైకోర్టు ఈ నిర్ణయాన్ని పాక్షికంగా రద్దు చేసింది. స్త్రీధనం అనేది మహిళ ఆస్తిగా మిగిలిపోతుందని, దానిపై భర్తకు నియంత్రణ ఉండదనే సూత్రాన్ని సమర్థిస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. వివాహంలో నమ్మకం, పరస్పర అవగాహన అవసరమని, మొదటి నుంచి స్త్రీ తన భర్తను విశ్వసించలేదని భావించడం అసంభవమని కోర్టు పేర్కొంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం విమర్శించింది. పెళ్లి ఫోటోలను చూస్తే సదరు మహిళ అత్తగారింటికి తగినంత నగలను తీసుకువచ్చినట్లు పేర్కొంది. కాలక్రమేణా జీవన వ్యయం పెరుగుదలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, 2009లో రూ. 8.90 లక్షల విలువైన 89 సవర్ల బంగారానికి బదులుగా మహిళకు రూ. 25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

## మందా జగన్నాథం నామినేషన్ తిరస్కరణ

మొదటిపేజీ తరువాయి..

తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. జగన్నాథం బీఎస్పీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. అయితే, ఆయన బీఫామ్ ఇవ్వకపోవడంతో నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నాలుగో విడుతలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. గురువారంతో నామినేషన్ల స్వీకరణ ముగిసిన విషయం తెలిసిందే. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పరిశీలించారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల విత్‌డ్రాకు చివరి తేదీ కాగా.. మే 13న ఎన్నికలు.. జూన్ 4న ఫలితాలను ప్రకటించనున్నారు.

## వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

మొదటిపేజీ తరువాయి..

పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది. ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శుభ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు అలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు. కర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

# ఎమ్మెల్యేకు వడదెబ్బ

నేరడిగొండ ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గత నెల రోజులుగా ఎన్నికల ప్రచారంలో, పలు వివాహ వేడుకలలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వడదెబ్బ తగిలింది దాంతో శుక్రవారం ఎమ్మెల్యే ను మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఎమ్మెల్యేకు వడదెబ్బ తగిలి అనారోగ్యం పాలయ్యారని మండల వైద్యాధికారి ఎండి సద్దాం తెలిపారు.



ప్రస్తుతం అతనికి సెలైన్ ఎక్కించినట్లు ఆయన ఆరోగ్యం నిలకడ ఉందని తెలిపారు,అనంతరం ఆయన స్వగృహంలో చికిత్స నిర్వహిస్తున్నామని, నాలుగు రోజుల వరకు బయట తిరగకూడదని బెడ్ రెస్ట్ తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అనిల్ జాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు నా ఆరోగ్యం నిలకడగా ఉంది ఎండల తీవ్రత దృష్ట్యా బయట ఎండలో ఎక్కువగా ఎవరు తిరగవద్దు ఎన్నికల ప్రచారంలో ఉదయం పూట పాల్గొని తొందరలో ముగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ

నేరడిగొండ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల ఎన్నికల అధికారి ఆదేశానుసారం ఓటర్ స్లిప్పుల పంపిణీ బిఎల్ఓ ల ద్వారా మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ లో



గడువులోగా అందించాలని ముమ్మరంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల అభివృద్ధి అధికారి రాజు వీర్ ఆధ్వర్యంలో లింగట్ల, కొరటికల్, ఆరేపల్లి,పలు గ్రామాలలోని పోలింగ్ బూత్ ల వారిగా బిఎల్వోల తో కలిసి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు.

# లౌకిక విలువలు సాహిత్యం అనే అంశం యొక్క కరపత్రాల ఆవిష్కరణ

నిర్మల్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి)

తెలంగాణ రచయితల వేదిక జిల్లా ఆధ్వర్యంలో సమూహా సెక్యులర్ రైటర్స్ ఫోరం వారు నిర్వహిస్తున్న “లౌకిక విలువలు - సాహిత్యం “ అన్న అంశంపై తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సు వరంగల్ లో 28 ఏప్రిల్ 2024 ఆదివార%శీ%




సెనేట్ హాల్,కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు డాక్టర్ దామెర రాములు సాహితి క్షేత్రంలో కరపత్ర ల ఆవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా తెరవే గౌరవాధ్యక్షులు డాక్టర్ దామెర రాములు మాట్లాడుతూ లౌకిక సామాజిక రాజ్యాంగ రక్షణ కోసం కవులు కళాకారులు మేధావులు సమూహ గానం చేస్తున్నారని, శాంతి, సామరస్యం,సౌభ్రా తృత్వం కోసం, దేశ ప్రగతి కోసం కవులు రచయితలు ముందు నడవాలని అన్నారు. తెరవే జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ కవి ఉపాధ్యక్షులు అంబటి నారాయణ,ముఖ్య సలహాదారుడు పత్తి శివప్రసాద్, ఈసీ సభ్యులు కామారపు జగదీశ్వర్,కవులు రచయితలు పాల్గొన్నారు.

# వరుణ్ లిక్కర్ మార్ట్ లో చోరీ

నేరడిగొండ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ) మండలంలోని వరుణ్ లిక్కర్ మార్ట్ లో గురువారం షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని లిక్కర్ మార్ట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. క్లూస్ టీమ్ తో దొంగతనం జరిగిన మార్ట్ లో ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడం జరిగిందని, సుమారు 38,500 విలువగల మద్యం డబ్బు చోరీకి గురైందని ప్రాథమిక విచారణలో తేలిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పూర్తి వివరాలు చోరీకి పాల్పడ్డ వ్యక్తులను అతి త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.




# ఆదివాసి ఆడబిడ్డని ఆదరించండి

## గిరి ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

నేరడిగొండ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో గిరి ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క ప్రచారంలో దూసుకు



పోతుంది.శుక్రవారం నేరడిగొండ మండలంలో ని వడూర్,రెంగన్ వాడి,బొందిడి ,రోల్ మమడ , గుత్వాల తదితర ఆదివాసీ,గిరిజన గూడాల్లో ఆదివాసి మహిళలు మంగళహారతులతో గ్రామాల్లోకి ఆహ్వానించారు, నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ తో కలిసి విస్తృత ప్రచారం చేసిందని,కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆడే వసంత్ పేర్కొన్నారు, ఎంపీ అభ్యర్థిగా,పేదింటి ఆదివాసీ బిడ్డగా తనను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరుని అభ్యర్థించారు. ప్రచారంలో గొండీ బాషలో మాట్లాడిన సుగుణక్క కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించారు.పోడు భూములకు పట్టాలు, గ్రామాల్లో రహదారుల



నిర్మాణం,మౌళిక వసతులు కల్పించి, అర్హులందరికీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీది,తనదని హామీ ఇచ్చారు.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు,ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భాస్కర్,పసుల చంటి, ఏలేటి అశ్విన్ రెడ్డి, తుల అరుణ్ కుమార్,మండల నాయకులు,స్థానిక సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు

నిర్మల్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి )

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షులు కూచాడిశ్రీహరి రావు డీసీసీ క్యాంపు కార్యాలయం లో శ్రీహరి రావు అధ్యక్షతన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల మేనిఫోస్టు గ్యారంటీ కార్డు లను మండల వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కొరకు అను నిత్యం పాటు పడే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త తమ తమ భూత్ స్థాయి నుండి ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ,, చేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ,కలిసి కట్టుగా సమిష్టిగా కృషి చేసి,కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పురపాలక అధ్యక్షులు గంద్రత్ ఈశ్వర్ ,మాజీ పురపాలక అధ్యక్షులు అప్పాల గణేష్ చక్రవర్తి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,సీనియర్ నాయకులు అర్జుమంద్ అలి,పట్టణ అధ్యక్షులు



చిన్ను ,సాదా సుదర్శన్ ,వివిధ మండల ఎంపీటీసీ లు ,జెడ్పిటీసీ లు ,ఎంపీపీ లు ,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ,పట్టణ కౌన్సిలర్లు ,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ,మాజీ కౌన్సిలర్లు,వివిధ ఆలయ చైర్మన్ లు ,నాయకు లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలం

## అత్రం సక్కును ఎంపీగా గెలిపి ద్దాం మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని, ప్రస్తుతం పా



ర్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే హా మీలు అమలవుతాయంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యలు చేయ డం మరోమారు అబద్దానికి ని దర్శనమని బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. లోక్ సభ ఎ న్నికల ప్రచారంలో భాగంగా శు క్రవారం పట్టణంలోని పలు వా ర్డుల్లో ఆయన ప్రచారం నిర్వ హించారు. మొదట స్థానిక దు ర్గానగర్ నవ దుర్గా మాత ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రచార రథా నికి పూజ చేసి ప్రారంభించా రు. దుర్గా నగర్ తో పాటు ప లు కాలనీలలో ఇంటింటి ప్రచా రం చేపట్టారు. కాలనీ వాసుల ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల తీరు ను వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారి మెజారిటీతో గెలి పించాలని కోరారు. ఈ మేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎ న్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రె స్ ప్రభుత్వం ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని ఆరోపించా రు. మహిళలకు 2500 రూపా యల పెన్షన్, కళ్యాణ లక్ష్మి కిం ద తులం బంగారం వంటి హామీ లను బుట్టదాఖలు చేసిందని మండిపడ్డారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమం త్రి ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నిక ల్లో గెలిపిస్తేనే పథకాలు కొనసా గుతాయని వ్యాఖ్యలు చేస్తు న్నారంటూ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందాయని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్ష లను గుర్తించలేని బీజేపీ, కాంగ్రె స్ పార్టీలకు రానున్న ఎన్నికల్లో గుణపాటం చెప్పాల్సిన అవస ర ముందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు అలా ల్ అజయ్, యూనుస్ అక్బని, సంద నర్సింగ్, ధమ్మపాల్, స్వ రూప రాని,కొండ గణేష్, భూమ న్న, స్వరూప, పర్వీన్, దాసరి రమేష్, విజ్జగిరి నారాయణ, పండ్ల శ్రీను, వేనుగంటి ప్రకాష్, సంజయ్ తదితరులు పాల్గొ న్నారు.

# మైసమ్మ తల్లి చల్లగా చూడాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )

కోట మైసమ్మ తల్లి చల్లగా చూడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని బోయపల్లి లో జరిగిన కట్టమైసమ్మ మరియు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊరిని కాపాడే గ్రామ దేవత కట్ట మైసమ్మ తల్లి మనందరినీ చల్లగా చూడాలని, ఆ తల్లి కరుణ కటాక్షం మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోతిలాల్, అబ్దుల్ హక్, కుమార్, నారాయణ, చందు, రవి, గోపాల్, ఆంజనేయులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు



# ఇద్దరు ఆలయ అధికారులకు మెమో జారీ చేసిన ఈవో

బాసర ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో నిత్యవసర వస్తువుల కొనుగోలు భారీగా నిధులు పక్కదారి పట్టడం,మార్కెట్ ధరల కంటే ఎక్కువ ధర కొనుగోలు చేయడంపై విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసిన విషయం తెలిసిందే.ఇటీవలె పత్రికలలో, చానల్లో అక్రమాలపై వెలుగులోకి రావడంతో ఎట్టకేలకు ఆలయ కార్యనిర్వణాధికారి. విజయరామ రావు స్పందించి అక్రమాలకు పాల్పడిన సూపర్డెంట్. సంజీవరావు,రికార్డ్ అసిస్టెంట్. నారాయణరావు పటేల్ కు మేము జారీ చేశారు.నిత్యవసర సరుకుల కొనుగోలు టెండర్లలో పారదర్శకత పాటించకపోవడం, మార్కెట్ ధరలను పరిశీలించకుండానే అధిక ధరలకు టెండర్లను ఖరారు చేయడంతో అవినీతికి పాల్పడిన ఇద్దరిని పూర్తి వివరాలు తెలపాలని నోటీసులు జారీ చేసినట్లు ఈవో. విజయరామరావు ఒక ప్రకటనలో తెలిపారు.




# భక్తులకు ఆలయం తరపున మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఈవో చైర్మన్

బాసర ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారి ఈవో.విజయ రామారావు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. వేసవికాలం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ఆలయ ప్రాంగణం వద్ద చలువ పందిళ్ళు వేశారు. అదేవిధంగా ప్రత్యేక 1000 / 150 రూపాయలు అక్షరాభ్యాసం మండపంలో భక్తులకు,చిన్నారులకు



ఆలయ తరఫున క్యూలైన్లలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ప్రతి శుక్రవారం,ఆదివారం సుమారు 5000 వేలమంది వచ్చే భక్తులకు అక్షరాభ్యాస మండపంలో మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వణాధికారి. విజయ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శరత్ పాఠక్ సూపర్డెంట్ శివరాజ్ స్థానచార్యులు ప్రవీణ్ పాఠక్ తదితరులున్నారు.

# సిరిచెల్మ శ్రీ మల్లికార్జున స్వామి ని దర్శించుకున్న ఆత్రం సుగుణ

ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 26 (ప్రజా జ్యోతి):

ఇచ్చోడ మండలంలోని సిరి చేల్మ గ్రామంలోని శ్రీ మల్లిఖార్జు న స్వామి ని శుక్రవారం అదిలా బాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క,



నాయకులు ఆత్రం భాస్కర్, దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆల య పీఠాధిపతి గోపురం వద్ద దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండి తులు ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు తీర్థ ప్రసా దాలు అందజేశారు.

# ఇచ్చోడ లో బిజెపి నాయకుల ఇంటింటా ప్రచారం

ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి):

పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో బాగంగా శుక్రవారం ఇచ్చో డ లోని “సినిమా గల్లి” , చక్కెర ఫ్యాక్టరీ ఏరియాలో బిజెపి అ భ్యర్థి “గొడం నగేశ్” గెలుపే ల క్ష్యంగా కమలం పువ్వుగుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ తి రిగి



ప్రచారం చేశారు. జై శ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నిన దించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంబేకర్ పాం డు రంగ్, గంగాధర్, దయాకర్ రెడ్డి, మాధవ్ రావ్ ఆమ్టే, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రె నారాయ ణ, గట్టు మహేందర్, ముస్తాపు రే బాలాజీ, పెరుమాల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో కేసీఆర్‌కు మహిళల హారతి

జడ్చర్ల,ఏప్రిల్ 26 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జడ్చర్లలో ఘన స్వాగతం లభించింది. కేసీఆర్ జడ్చర్లకు చేరుకోగానే స్థానిక మహిళలు హారతిపట్టి స్వాగతించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఈ నెల 24 నుంచి కేసీఆర్ 17 రోజుల బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఇవాళ ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కొద్దిసేపటి క్రితమే జిల్లాలోని జడ్చర్లకు చేరుకున్న ఆయన.. అప్పనపల్లి, ఏనుగొండ మీదుగా గడియారం కూడలికి చేరుకుంటారు. గడియారం కూడలిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. కేసీఆర్ 17రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి 12 లోకసభ నియోజకవర్గాల పరిధిలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మమేకం కానున్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయయంలో విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ పూజా కార్యక్రమంలో



దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వడ్డే కొండన్న , శ్రీశైలం, రాజు నాయక్, చంద్రమోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, బొడ్డు రమేష్, సందీప్, నవీన్, జగన్నాథం, సుదర్శన్, పాండు నాయక్, రెడ్యా నాయక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గుడిబండ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్డాకుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మునగాల హనుమంతు ఆధ్వర్యంలో శుక్రవారం గుడిబండ



గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా భగవంతు, ఉపాధ్యక్షులుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా జోగు చిన్న నరసింహులు, కార్యదర్శిగా మొగులయ్య, కోశాధికారిగా ఎర్ర కొండయ్య, సలహాదారులుగా కురుమన్న, గణేష్, రాములు, కృష్ణయ్య, మన్యం, కుమార్, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఎంపీటీసీ శకుంతలమ్మ, మోహన్ పాల్గొన్నారు .

## పలు శుభ కార్యాలకు హాజరైన నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):

వనపర్తి నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలలో మాజీ



మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. వివాహాలు,బొడ్రాయి ప్రతిష్ట, గృహప్రవేశాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులను ఆశీర్వదించారు. పేదవారి పెండ్లిలకు, బొడ్రాయి ప్రతిష్టల్లో తనకు తోచిన సహకారం అందించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలసలు

దేవరకద్ర, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని చిన్న మునగాల చెడ్ మాజీ సర్పంచ్ కనకయ్య



యాదవ్ ఆధ్వర్యంలో 10 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వనపర్తి ఎమ్మెల్యే మేగా రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో నాగభూషణం, ఖలీల్, కేంచే శివప్ప, నాగన్న, లాలు, కురుమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరయ్య, ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న, వెంకటరెడ్డి, ప్రకాష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పెద్దమందడి మండల బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు.కావాలి బాలస్వామి నాయుడు

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన మండల బి ఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు,వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీని కావలి బాలస్వామి నాయుడు శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు యాదవ్,పెద్దమందడి మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు పెద్ద బాల పీరు, సావుకారి సాయికుమార్, తదితరులకు వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,చిల్కటోన్ పల్లి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేరూరు వాగులో ఇసుక అక్రమ రవాణా

ఒక్క ట్రాక్టరుకు అనుమతులు..
పది ట్రాక్టర్లతో ఇసుక తరలింపు
జెసిబితో ఇసుక లోడింగ్..
అడ్డుకున్న కన్మనూరు గ్రామస్తులు
పట్టించుకోని అధికారులు..
కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్న కన్మనూరు యువకులు

దేవరకద్ర, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలంలోని పేరూరు పెద్ద వాగులో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఒక్క ట్రాక్టరుకు మాత్రమే ఎనిమిది ట్రిప్పులకు రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చారు. 10 ట్రాక్టర్లలో ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో శుక్రవారం కన్మనూరు గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పేరూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి ఇల్లు నిర్మించుకొనుటకు టీఎస్ 31 టి 1539 నంబరు గల ట్రాక్టరుకు 8 ట్రిప్పులకు తాసిల్దార్ అనుమతులు ఇచ్చారు. వాగులో చూస్తే పది ట్రాక్టర్లకు జెసిబితో ఇసుక లోడింగ్ చేస్తుండటంతో అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామానికి చెందిన



కొంతమంది యువకులు వెళ్లి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. కౌకుంట్ల తహసిల్దార్, దేవరకద్ర ఎస్సై కి సమాచారం ఇచ్చిన అధికారులు ఎవరు వాగులోకి రాలేదని యువకులు తెలిపారు. అధికారులు గృహ నిర్మాణానికి అనుమతులు ఇస్తే లేబర్ తో ట్రాక్టరుకు లోడింగ్ చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా జెసిబితో ట్రాక్టర్లకు లోడింగ్ చేయడం గమనార్హం. పట్టపగలే పేరూరు పెద్ద వాగులో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, రాత్రి సమయంలో దొంగ ఇసుక నడుస్తున్నదని, పగలే పట్టించుకోని అధికారులు రాత్రివేళ ఎలా పట్టించుకుంటారని కన్మనూరు యువకులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లలో సగం ట్రాక్టర్లకు నెంబరు ప్లేట్లు లేవు. ఇప్పటికైనా అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న జెసిబి, ట్రాక్టర్ల పై అదికారులు చర్యలు తీసుకోకుంటే కౌకుంట్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడంతో పాటు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని కన్మనూరు యువకులు హెచ్చరించారు.

**అన్ని ట్రాక్టర్లకు అనుమతులు ఇచ్చాం...**

పేరూరు పెద్దవాగులో అక్రమ ఇసుక తరలిస్తున్న విషయం గురించి కౌకుంట్ల తహసిల్దారును "ప్రజా జ్యోతి" ఫోన్ ద్వారా వివరణ కోరగా అన్ని ట్రాక్టర్లకు వేబిల్లులు ఇచ్చామని వివరించారు. ఒకే ట్రాక్టరుకు 8 వే బిల్లులు ఇచ్చారు, మిగతా వాటికి వే బిల్లులు ఎక్కడున్నాయని అడగగా అదే వేబిళ్ళులపై అనుమతి ఇచ్చిన ట్రాక్టర్ నెంబర్ కొట్టివేసి అదే ప్లేసులో లోడు చేసుకున్న ట్రాక్టర్ నెంబరు వేయమని వీఆర్ఏకు చెప్పామని అన్నారు. కొన్ని ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేవు కదా... వే బిల్లులపై నంబరు ఎలా రాస్తారు, అదేవిధంగా లేబర్ తో లోడ్ చేయాల్సి ఉండగా జెసిబితో ఎలా లోడ్ చేస్తారని అడుగగా తాసిల్దార్ ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ఫోన్ కట్ చేశారు.

# అభ్యర్థుల ఖర్చులపై డేగ కన్ను పెట్టీ ఉంచాలి

### –పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్26(ప్రజా జ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల లో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టీ ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి లో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి. విజిల్ యాప్ ద్వారా వచ్చివ ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు , వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు,సమావేశాలు,ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు. మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం,పెయిడ్ న్యూస్,సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్ని బృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటి కప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కాగా వారి ఖాతాలో జమ చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు వాడుతున్న వాహనాలు,ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన



ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎ. ఒ భాను ప్రకాష్ , సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ఆనంతరం మరికొన్ని పతకాలు అమలు చేస్తాం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )

ఎన్నికల కోడ్ ఆనంతరం మరికొన్ని పతకాలు అమలు చేస్తామని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ అనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్ర వారం మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ అనంద్ కుమార్ గౌడ్ తో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారతీయ



జనతా పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మళ్లీ ఎన్నికల్లో సెంటిమెంటును రగిల్చి ఓట్లు అడుగుతుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాంతానికి నీటిపారుదల ప్రాజెక్టులను మంజూరు చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగాల నోటిఫికేషన్ వేస్తూ రేపు ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత ప్రజలకు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చేసే కార్యక్రమాలను చెబుతూ ఓట్లు అడుగుతుంది. కానీ బీజేపీ మాత్రం కేవలం మతం పేరుతో సెంటిమెంట్ల పేరు తో రిజర్వేషన్ల రద్దు అనే అంశాలను ముందు పేట్టి ఓట్లు అడుగుతోందని కావున ప్రజలు యువకులు గమనించి ఓటు వేయాలని కోరారు.

# పాలమూరు పార్లమెంటు పరిధిలో రెండవ విడత పోలింగ్ బృందాల ఏర్పాటు

మహబూబ్ నగర్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ పార్లమంట్ నియోజకవర్గం కు జరుగనున్న ఎన్నికలలో భాగంగా రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాలకు కేటాయించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని, ఎన్.ఐ.సి సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ నేతృత్వంలో సాధారణ పరిశీలకులు షేవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో ఎన్.ఐ.సి ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మహబూబ్ నగర్, జిల్లాలోని 867 పోలింగ్ కేంద్రాలకు గాను 120 శాతం తో 1040 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి నియోజకవర్గాలకు కేటాయించారు. ఒక్కొక్క పోలింగ్ బృందం లో ఒక పి. ఓ., ఒక ఏ.పి. ఓ.,ఇద్దరు ఓ.పి. ఓ.లు ఉంటారు. నివాస,పని చేస్తున్న, స్వంత నియోజవర్గ నిబంధనలు పాటిస్తూ మహిళలకు మినహాయింపు ఇస్తూ పారదర్శకంగా ర్యాండమైజేషన్ నిర్వహించారు. నారాయణ పేట జిల్లా పోలింగ్ కేంద్రాలకు కూడా నియోజవర్గం లో పోలింగ్ బృందాలు ఏర్పాటు చేసి ర్యాండమై జేషన్ ద్వారా కేటాయించారు. ఈ సమావేశం లో నారాయణ పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.ఐ.ఓ సత్యనారాయణ మూర్తి, డైరెక్టర్ ఐ.టి.బి.సంపత్,




మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్ఐసి అధికారి,డిఐఒ, ఎం. సత్యనారాయణమూర్తి, పరిపాలన అధికారి, శంకర్, పౌరసరఫరాల శాఖ డి.యం. ప్రవీణ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

### కాంగ్రెస్ పార్టీలో చేరిన గొర్రెల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందూరి చంద్రయ్య తాడిపత్రి మాజీ సర్పంచ్ లోకా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):

వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నందిహిల్స్ వద్ద




బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు,జడ్పిటిసి మంద భార్గవి- కోటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డిలా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందూరి చంద్రయ్య,తాడిపత్రి మాజీ సర్పంచ్ లోకా రెడ్డిలతో పాటు 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఎలాంటి గౌరవం దక్కలేదని కేవలం ప్రజా ప్రతినిధులుగా ఉన్నామే తప్ప పాలన మాత్రం మా చేతులలో లేకుండా ఉండేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో ఎన్నికల ప్రచారం చేపట్టిన వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, అభ్యర్థి మల్లు రవి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్



కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 4వ వార్డు, 5వార్డు నర్సింగయ్య పల్లి, వస్య తాండ, బాలానగర్లలో మార్కింగ్ వాక్ లో ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, చీర్ల చందర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల బరి నుండి మంద జగన్నాథం ఔట్

### నామినేషన్ తిరస్కరించిన ఈసీ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)

ఏప్రిల్ 26:జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం కొండేరు గ్రామ నివాసి అయిన మాజీ ఎంపీ మంద జగన్నాథం నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ, బీఎస్పీ అభ్యర్థిగా మంద జగన్నాథం నామినేషన్ తిరస్కరణకు గురైంది. అధికారులు శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను చేపట్టారు. మంద తన నామినేషన్లో బీఎస్పీ అభ్యర్థిగా పేర్కొని బీ ఫామ్ సమర్పించకపోవడం,బీఎస్పీ బీ ఫామ్- యూసుఫ్ అనే వ్యక్తికి కేటాయించడంతో అధికారులు ఆయన నామినేషన్ను తిరస్కరించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండాలనుకున్న కనీసం 10 మంది ఓటర్లు ప్రతిపాదించాలి. కానీ కేవలం ఐదుగురు మాత్రమే ప్రతిపాదించడంతో. మంద జగన్నాథం స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండే అవకాశాన్ని కోల్పోయారు. మంద జగన్నాథం ఇటీవలనే బీఎస్పీలో చేరి తప్పనిసరిగా పోటీలో ఉంటానని ప్రకటించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మంద జగన్నాథం అసలు క్యాడర్ లేకపోవడం గల కారణమేమిటి నామినేషన్ తిరస్కరణకు గురి కావడం చర్చనీయాంశం అవుతోంది. అసలు ఎందుకు ఇలా జరిగింది ఎందుకు బి ఫామ్ లో తార్ మార్ అయింది అసలు రాజకీయంలో ఏమి జరుగుతున్నది అన్న ఆలోచన ప్రజల్లో మిగిలిపోయింది ఇలా ఎందుకు జరిగింది అన్న సమాధానం కోసం ప్రజలు వేచి చూస్తున్నట్టుగా ఒక క్వశ్చన్ మార్క్ వలె ప్రజల్లో నిలిచిపోయింది అతి త్వరలోనే తెలుస్తది అన్న ఆలోచన ప్రజల్లో ఉంది.

## మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):

మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజి మున్సిపల్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నేత బి.కృష్ణ ఆకాంక్షించారు. ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన విద్యార్థిని సానియా 1000/960 మార్కులతో జిల్లా ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆమెను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన సానియా పట్టుదలతో చదువులో రాణించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, కాలనీవాసులు జలంధర్ గౌడ్, వినోద్, వెంకటేష్, జుబేర్, చత్రూ నాయక్, మల్లేష్, తజహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి): పెద్దమందడి మండలం బలిజపల్లి ఎర్రగట్టు తండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమాల వివరాలు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్, వెల్టూర్ ప్రస్తుతం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బెటు చెరువులో సారయ్య మృతదేహం



**ఇనుగుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** మండలంలోని అయ్యగారి గ్రామానికి చెందిన మల్లిశెట్టి సారయ్య (65) గత రెండు రోజులుగా కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్నారు.శుక్రవారం చెరువులోని కుంటలో పశువులు నీళ్ళకు వెళ్లి తాగకుండా తిరిగి రావడంతో అక్కడ ఉన్న కాపరి,గ్రామస్తులు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్ మటన్ నిమ్మితం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.మతి స్థిమితం కోల్పోవడంతో ప్రమాదవ శాత్తు చెరువు కుంటలో పడి మృతి చెందినట్లు స్థానికులను విచారించగా తెలిసిందని,సారయ్య భార్య ఈరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**రేగొండ,ప్రజా జ్యోతి ఏప్రిల్ 26 :** ఈరోజు రేగొండ మండలం గోరు కొత్తపల్లి గ్రామంలో జరిగిన వివాహాది శుభకార్యా లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గండ్ర వెంకటరమణారెడ్డి గోరు కొత్తపల్లి గ్రామంలో చి.రామ్ చరణ్ వెడ్స్ చి. ల. సౌ శ్రీజ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.నిజాంపల్లి గ్రామ వాస్తవ్యులు చి. దండే బోయిన ప్రశాంత్ వెడ్స్ చి.ల. సౌ మానస గార్ల వివాహ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**వెంకటాపురం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్నగుడెం లో అగ్ని ప్రమాదానికి ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన గోగులపాటి.రాణి కుటుంబానికి శుక్రవారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వంటపాత్రలు,నిత్యవసర సరుకులు, కూరగాయలు, దుప్పట్లు, అందచేసి వారిని ఆదుకోవటం జరిగింది.ఈ సందర్భంగా కాఫేడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ..ఎండలు ఎక్కువగా ఉండటం వలన పూరి గుడిసెలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్ని ప్రమాదానికి గురయ్యే వస్తువులకు దూరంగా ఉండాలని కోరారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ నిధిని త్వరగా అందచేసి వారిని ఆపద సమయంలో ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి కాఫేడ్ సంస్థ యనిమేటర్ ప్రశాంత్, నరేష్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


## పూలే, అంబేద్కర్ జన జాతర సదస్సును జయప్రదం చేయాలి

**రఘునాథపల్లి,ఏప్రిల్ 26 ( ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 27న ( శనివారం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన జాతర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి రజకులు రజక వృత్తిదారుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి గ్రామము నుండి రజకులను అధిక సంఖ్యలో తరలించేందుకు సంఘం నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

## నేడే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

* హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

**మొగలపల్లి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు పక్కన శనివారం ఉదయం 7:30 గంటలకు బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరు కానున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ కమిటీలు, ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ప్రణాళికాబద్ధంగా తాగునీరు అందించాలి

* నర్సరీ ప్లాంటేషన్లలో మొక్కలకు నిరంతరం నీరు అందించాలి
* పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా ఐఎఫ్ఎస్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** గ్రామాలలో ప్రజలకు ప్రణాళిక బద్ధంగా త్రాగునీరు అందించాలని, నర్సరీ ప్లాంటేషన్ లలో మొక్కలకు నిరంతరం నీరు సమృద్ధిగా అందించాలని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా అన్నారు.శుక్రవారం కలేక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా,జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , డిఆర్డీఏ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి గ్రామాలలో త్రాగునీరు సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనితీరుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు త్రాగు నీరు అందించాలని నర్సరీ ప్లాంటేషన్ మొక్కలకు సకాలంలో నీరు అందించాలని అన్నారు. గ్రామాలలో ఉండే ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.త్రాగునీరు సరఫరా నర్సరీ ప్లాంటేషన్ పెంపకంలో గ్రామ స్థాయిలో సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే త్వరితగతిన పరిష్కరించాలని సమస్య తీవ్రతను బట్టి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా అన్ని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని టాయిలెట్స్ కమ్యూనిటీ సోప్ పిట్స్ ఏర్పాటు చేయాలని,గ్రామాలలోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్స్ ద్వారా సేకరించి సెగ్రిగేషన్ షేడ్స్ లో జమ చేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ రీస్లైక్లింగ్ చేయాలని ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించక పోతే ఆ స్థానిక పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. ఎంపిడిఓలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామ స్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఉపాధి హామీ పనులలో ప్రతి గ్రామం నుండి రోజువారిగా 150 మంది కూలీలు పాల్గొనే విధంగా వారికి 250 రూపాయలు కూలీ వచ్చే విధంగా చూడాలని,పని ప్రదేశాలలో తప్పని సరిగా షెడ్ నెట్స్,త్రాగు నీరు, మెడికల్ కిట్,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపిడి వెంకటనారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, గ్రామాల ప్రత్యేకఅధికారులు, డిఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవం



**మరిపెడ, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి ):** పెద్దమ్మతల్లి చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని, రానున్న కాలంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని యల్లంపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ఆలయంలో తల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే కాలంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, మత్య కార్మికులకు జలసిరులు కురియాలన్నారు. అనంతరం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బత్తెం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, దేవతామూర్తి పూజలు, యధావిధి పూజలు, యంత్రపూజలు, హోమము, వాస్తు పూజ, హోమము, పర్యగ్నికరణము, పీఠ పూజ, గర్తపూజలు, రత్నన్యాసం, ధాతున్యాసం, విగ్రహ ప్రతిష్ఠ, భీజన్యాసం, కళాన్యాసము, నేత్రోన్మేళనము, దృష్టి స్థాపనము, ధేను దర్శనము, కుష్మాండ స్పోటనము, శాంతి కళ్యాణము, పూర్ణాహుతి, మహా ఆశీర్వచనం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మహా అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. 27వ తేదీన పెద్దమ్మతల్లికి భోనాలు చెల్లించే కార్యక్రమాలు ఉండనున్నట్లు తెలిపారు. క్రతువుకు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలతో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యసంఘం సభ్యులు దుండి వీరన్న, బొద్దు ఆంజనేయులు, బత్తెం అశోక్, గుడిసె శ్రీనివాస్, ఉప్పలయ్య, గుడిసె వెంకన్న, కాంగ్రెస్ యల్లంపేట గ్రామ నాయకుడు కొండం దశరథ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, సైదా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

- ఆనేపురం గ్రామంలో పండుగ వాతావరణం
- భక్తిశ్రద్ధలతో బోనాలు, మొక్కులు చెల్లింపు



**మరిపెడ, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనెపురం గ్రామంలో గ్రామ దేవత బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఉదయం యంత్ర ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకము, దిష్టికుంభము, నివేదన హారతి, గ్రామమంతము నవధాన్యములు పొత్తిపోయుట, మహాదాశీర్వచనము, ఋత్విక్ సమ్మానము, యజమానులకు మహాదాశీర్వచనము తదితర పూజలు నిర్వహించారు.అదేవిధంగా నాభిశిలా బొడ్రాయితో పాటు ముత్యాలమ్మ తల్లి ఏకశిల విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహించారు. ఆ సమయంలో భక్తులు జలాభిషేకం, కుంకుమాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. వేలాది మంది భక్తజన సందోహం నడుమ బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కన్నుల పండువగా జరిగింది. వేదపండితులు బొడ్రాయి ప్రవిత్రతను, ప్రతిష్ఠాపన ఆవశ్యకాన్ని వివరించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. అదేవిధంగా సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో తయారు చేసిన బోనాలను పసుపు కుంకుమతో అలంకరించి, నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతో శోభాయాత్రగా తీసుకెళ్లి ముత్యాలమ్మ దేవాలయం చుట్టు ప్రదక్షిణాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ నిర్వాహకులు మల్లికంటి యాకయ్య, మంద వెంకన్న, దామెర్ల వీరన్న, వేపచేడుల శ్రీనివాస్, మంద రవి, గంధసిరి కృష్ణ, కవులూరి పురుషోత్తం రావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకాలు

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ రెడ్డి

**గోవిందరావుపేట/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల నిరోధక అధికారులైన పంచాయతీ సెక్రటరీలకు వివాహాల నమోదు చట్టం & బాల్య వివాహాల నిరోధక చట్టంపై సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ జవహర్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ గ్రామపరిధిలో సిఎంపిఓలుగా పంచాయతీ కార్యదర్శులు ఉంటారని, బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారం అందిన వెంటనే స్పందించి,బాల్య వివాహం ఆపేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం & 1098 సిబ్బందికి సమాచారం అందించినట్లైతే తగిన సపోర్టు ఉంటుందని,బాల్య వివాహం ఆపుచేసిన వారిని సిడబ్ల్యూసి ముందు హాజరు పరిచి పిల్లలకు తగిన న్యాయం చేసే మవిధంగా చూడాలని తెలిపారు.అదే విధంగా జిఓఎంఎస్ నెంబర్ 19 ప్రకారం అధికారులు ఎవరైనా ఉల్లంఘున చేసినట్లయితే వారికి శిక్ష తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు ములుగు జిల్లాలో 150 పెళ్లిళ్ల వరకు ఆపడం జరిగిందని, పంచాయతీ సెక్రటరీలు అందరి సహకారంతోనే ఇది సాధ్యమైంది. అందు కోసమని గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఉన్నందుకుగాను ఆ కమిటీలను అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్లడం వల్ల గ్రామాలలో జరిగే పిల్లల సమస్యకు తొందరగా పరిష్కారం మార్గం దొరుకుతుందని అన్నారు. అందు కోసమని గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను అభివృద్ధి చేయాలన్నారు.

అనంతరం ఎంపిడిఓ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిదిలో ఎలాంటి బాలల సమస్యలు వచ్చినా మా అందరి సపోర్ట్ మీకు ఉంటుందని, అందుకోసమే ఫీల్ లెవెల్ లో పనిచేసే సెక్రెటరీలు సహాయ సపోర్టు చేస్తారని తెలిపారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసేవిధంగా చూద్దామని,ప్రతినెల మీటింగ్ నిర్వహించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సాజిదా బేగం,ఏపిఓ ప్రసన్న,డిసిపియు విభాగం నుండి బండారి జ్యోతి,అన్ని గ్రామాల పంచాయతీల సెక్రెటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన మహిళ కాంగ్రెస్ కమీటిలు



**ఇనుగుర్తి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మండల మహిళా అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నూనావత్ రాధ సమక్షంలో మండలంలోని కొన్ని గ్రామాలకు మహిళా కాంగ్రెస్ కమీటీలను ఎన్నుకోవడం జరిగింది.ఇనుగుర్తి పట్టణ అధ్యక్షురాలిగా దేవులపల్లి యాకలక్ష్మి,చిన్నముప్పారం గ్రామం నుండి బూర మల్లీశ్వరి, అయ్యగారి గ్రామం నుండి మేకల మంజుల,లాలుతండ గ్రామం నుండి సపావట్ మంజుల,లక్ష్మిపూరం గ్రామం నుండి ముత్యాల రమ,చిన్నతండ గ్రామం నుండి ఇస్లావత్ జ్యోతిని నియమించారు.అనంతరం మండల కేంద్రములోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో బలరాం నాయక్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టణంలో మొదటి రోజు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నూనావత్ రాధ మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపు కోసం అందరు కృషి చేయాలని,దాదాపు గెలుపు ఖాయం మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల మహిళ కాంగ్రెస్ కమీటీల ఏర్పాటుకు సహకరించిన మండల నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలి

*మాజీ ఎమ్మెల్యే గుండ్ర వెంకటరమణారెడ్డి

**మొగుళ్ళపల్లి ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాత ఇస్సిపేట గ్రామంలో ముదిరాజ్ కులస్థుల కుల దైవం శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించగా ముదిరాజ్ కులస్థుల ఆహ్వానం మేరకు ఈ రోజు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హాజరై విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గండ్ర మాట్లాడుతూ ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో మంచి వర్షాలు పడి, మంచి పంటలు పండాలని చెరువులు కుంటలు నిండి చేపల పంట బాగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ముదిరాజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం కొరకు 5 గుంటల భూమి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ముదిరాజ్ కులస్తుల తరపున గండ్ర వెంకట రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్, జడ్పిటిసి జోరుక సదయ్య, పాత ఇస్సిపేట మాజీ సర్పంచ్ బొచ్చు సరళ శ్రీనివాస్, బి ఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేర్పాటి శ్రీనివాస్ ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**మొగుళ్ళపల్లి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** మొగులపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు నామల సదానందం గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జ్యోతి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, జడ్పిటిసి జోరుక సదయ్య, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ముడుపు రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

* సిరికొండ మధుసూదనాచారి



**చిట్యాల (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26,** రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయంగా అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ పార్టీ తరపున పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధీర్ కుమార్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రజలను కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పాసిగడ్డ తండాలో ప్రచారాన్ని నిర్వహించారు పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు నిజాయితీపరుడైన సుధీర్ కుమార్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటల పాటు కరెంటు అందించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అన్ని ప్రాంతాలకు సాగునీటిని తాగునీటిని అందించినకేసీఆర్ ఐటీ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. మళ్లీ తెలంగాణకు పూర్వవైభవం రావాలంటే బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీలను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్,శంకర్ లెంకల రాజిరెడ్డి నరసింహారావు రమేష్ కిరణ్ ,కిరణ్ శ్రీకాంత్ నారాయణరావు రాజ్ కుమార్ గణపతి బొట్ల రవీందర్ భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగు సంతోష్ రేఖా గౌడ్ దంపతులని ఆశీర్వదించిన జడ్పీటీసీ

**రఘునాథపల్లి, ఏప్రిల్ 26( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రంగు సంతోష్ గౌడ్ రేఖా దంపతుల వివాహ వేడుకలకు లింగాలఘనపూర్ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎల్ బిబి ఫంక్షన్ హల్ లో రంగు రేవతి ఆంజనేయులు దంపతుల పెద్ద కుమారుడు రంగు సంతోష్ కుమార్ గౌడ్ రేఖా వివాహ వేడుకలకు గుడి వంశీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భూషిగంపల ఆంజనేయులు గౌడ్, నాయకులు కొత్తకొండ గంగాధర్, గోపాల్ దాస్ ఉపేందర్, క్రాంతి. నక్క పవన్, సురేష్, అల్లిబిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటింగ్ ప్రక్రియ ఓటర్లను చైతన్యం చేసేలా ఛాయా చిత్ర ప్రదర్శన

నల్లగొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ (సిబిసి) ఆధ్వర్యంలో నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఓటరు చైతన్యం పై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సమాచార హక్కు





పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు పరిశీలించారు. గురువారం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఘనశ్యామ్ తో కలిసి ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీసీ వారు 1951 నుంచి దేశంలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ఓటర్లను చైతన్యం చేసేలా ఛాయా చిత్ర ప్రదర్శన ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ నెల 27 వరకు నిర్వహించనున్న ఈ ఫోటో ప్రదర్శనను విద్యార్థులు, యువత తప్పనిసరిగా వీక్షించాలని సూచించారు. ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ రోజున సమయాన్ని వృధా చేయకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, లైబ్రేరియన్ రాజారాం, ఎస్.హెచ్.పీ.ఎస్ నాయకులు అజ్మత్, రాజేందర్ , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ జహంగీర్ మృతి బాధాకరం

### దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి: కొండమల్లెపల్లి మండలం పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన



సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం గుమ్మడ వెళ్ళి గ్రామంలో షేక్ జహంగీర్ మృత దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు. వారి వెంట ఆలంపల్లి నరసింహ, ఎమ్.ఏ సిరాజ్ ఖాన్ ఉట్కూరి వేమన్ రెడ్డి,కాసార్ల వేంకటేశ్వర్లు, పసునూరి యుగేంధర్ రెడ్డి బొడ్డుపల్లి సైదులు , కైసర్ ఖాన్, అందుగుల ముత్యాలు, గంధం సురేష్,లాలు నాయక్ పెద్దిశెట్టి సుధాకర్ , పంగ మల్లయ్య, రాములు, మీద్దే యాదయ్యా, బచ్చునబోయిన శ్రీను, బచ్చునబోయిన యాదయ్యా ,రామ లింగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)



తుంగతుర్తి మండలానికి చెందిన మల్లెపాక లక్ష్మయ్య-సత్తెమ్మ కుమారుడు రాంబాబు వివాహం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన శుభకార్యంలో ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని నూతన వధూవరులు రాంబాబు-ఉమా లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరినీ కలిసి శుభాకాంక్షలు అందించారు. ఈ శుభకార్యంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

చిలుకూరు : ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) మండలంలోని బేతవోలు గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఓటర్లకు ఓటర్ స్లిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధ్రువకుమార్, ఆర్ఐ మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అధిక ఉష్ణోగ్రతలతో..మూగజీవాలు విలవిల...

### -తగ్గుతున్న పాల దిగుబడి
### -పశువుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి
### -పశువర్ధక శాఖ మండల వైద్యాధికారి మేగ్యానాయక్

నిడమనూరు,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): రోజు రోజుకు పెరుగుతున్నా ఉష్ణోగ్రతలు,మనుషులకే కాదు మూగజీవాలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. సూర్యభగవాడుని ప్రతపానికి పశువులు విల విల లాడుతున్నాయి. వేసవిలో పశుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పశువర్ధక శాఖ మండల వైద్యాధికారి మేగ్యానాయక్ ప్రజాజ్యోతికి పలు సలహాలు సూచనలు తెలిపారు.

-వైద్యాధికారి మాటల్లోనే...

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తరువాత పశు పోషణకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. మండలంలో 35 వేలుఆవులు,ఎద్దులు , 60వేలు గేదెలు , 80వేల గొర్రెలు, 80వేల మేకలు ఉన్నాయి .వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయే అవకాశం ఉన్నందున ఎండ తీవ్రత, అధిక, ఉష్ణోగ్రత, వేడిగాలులు వీచడం వలన ఉష్ణతాపానికి గుర్రై పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు తీవ్ర అనారోగ్యనికి అసౌకర్యానికి లోనుకావడమే కాకుండా వడదెబ్బకు గురవుతున్నాయని అన్నారు. వడదెబ్బ బారీన పడకుండా జాగ్రతలు తీసుకోవడం ద్వారా వీటిని సంరక్షించుకోవచ్చాన్నారు. మారుతున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా వాటిని శాస్త్రీయ యాజమాన్య పద్దతిలో పెంచడం వల్లన వాటి ఉత్పాదక శక్తి తగ్గకుండా రైతు అశించిన ఫలితం పోందవచ్చాన్నారు.

-పశువులు వడదెబ్బకు ఎలా గురవుతాయి....

అధిక ఉష్ణోగ్రత, గాలి ప్రసరణ సరిగ్గా లేకపోవడం,అధికసంఖ్యలో కిక్కిరిసి ఉండటం, ఉక్కపోత, నీటి లేకపోవడం వల్లన పశువులు, గొర్రెలు, మేకలు క్రమంగా నీరసంచి బలహీనంగా లేకపోవడం, షెడ్లలో అధిక సౌకర్యం అందుబాటులో వడదెబ్బకు గురవుతున్నాయి.

పశువులు సరిగ్గా నడవలేక తూలుతూ పడుకోవడానికి ప్రయత్నిస్తాయని, జీవక్రియ తగ్గిపోవడం, ఆకలి మందగించడం, ఆహారం తక్కువగా తీసుకోవడం వల్లన పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, వ్యాధి నిరోధక శక్తి తగ్గటం వలన వ్యాధులు, పరాన్నజీవులు అశించే అవకాశం ఉందన్నారు. దాహంతో ఉన్న పశువులు మురికి నీరు తాగటం వల్లన పారుడు వంటి జీర్ణకోశ వ్యాధులు సంభవిస్తాయని, చూడి పశువులో గర్భస్రావాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, వడదెబ్బకు గుర్రైన వాటిలో దాహం పెరుగుతుందని, నడుస్తూపడిపోవడం, రొప్పుతూ, శ్వాస కష్టమవడంతో ఒక్కొక్కసారి అపస్మారక స్థితికి వెళ్ళి మరణించే అవకాశం ఉందన్నారు.

-పశువులకు మేపు ఎలా...

వేసవితాపంతో జీర్ణక్రియ సన్నగిల్లుతుంది.అందువల్ల సులువుగా జీర్ణించుకునే పిండిపదార్థాలైన గంజి, జావ లాంటి ఆహారం ఇవటం మంచిది. ఎక్కువశాతం పచ్చిగడ్డి ఇవ్వలని, లేదా మాగుడు గడ్డి సంవృద్ధిగా అందించవచ్చాన్నారు. ఉదయం పచ్చిగడ్డి, రాత్రి సమయల్లో ఎండుగడ్డి ఇవ్వాలని, అధిక పాలను ఇచ్చే పశువులకు పశుదాణా నీటితో కలిపి ఇవ్వలన్నారు. మినరల్ మిక్చర్, ఉప్పు కలిపిన ద్రావణం ఇవ్వడం మంచిదని పశువులను ఎండవేళల్లో కాకుండా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో బయటకు పంపడం మంచిదన్నారు.



-పశువుల అరోగ్య పరి రక్షణ...

వేసవి తాపానికి గుర్రైన పశువులలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వల్ల ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధి నిరోధక టీకాలు ఇది వరకు వేయించని పశువులు, గొర్రెలు, మేకలలో గాలి కుంటు వ్యాధి,గొంతువాపు, జబ్బవాపు వ్యాధినివారణ టీకాలు వేయించాలి.దాహంతో ఉన్న పశువులు మురుగు నీరు త్రాగడం వల్ల పారుడు వంటి జీర్ణకోశ రోగం వచ్చే అవకాశం ఉంది. కావున ఎల్లవేళల మంచి చల్లని నీరు అందుబాటులో ఉంచాలన్నారు. అంతర పరాన్న జీవుల నిర్మూలనకు నట్టల నివారణ మందులు క్రమం తప్పకుండా త్రాగించాలని తెలిపారు.

-వడదెబ్బకు గుర్రైన పశువులకు ప్రథమ చికిత్స...

వడదెబ్బకు గుర్రైన పశువులను వెంటనే చల్లని గాలి వీచే ప్రదేశంలోకి తీసుకెళ్ళి శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి పలుమార్లు నీటితో కడగటం, తల నుదుటి మీద మంచు ముక్కలు ఉంచడం లేదా చల్లని గోనె సంచిని దానిపై కప్పడం చేసి వేంటనే పశువైద్యుని సంప్రదించాలని, శరీర ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అవసరమైన చికిత్స అందిచాలన్నారు. ఈ విధమైన చర్యల ద్వారా వేసవి వేడి నుండి మూగజీవలను రక్షించుకోవచ్చని తెలిపారు.

## కొండమల్లేపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

### నూతన అధ్యక్షులుగా ఏరుకొండ రాము నియామకం

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఏప్రిల్ 24 బుధవారం రోజున 18 మందితో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు పరిశీలకులుగా, సాక్షులుగా, పెద్దలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్ లు కొమ్మినేని ఆంజనేయులు,బిజిలి లింగం, మేడిపల్లి జంగయ్యలు బలపరచగా, వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొండమల్లేపల్లి మండల పరిధిలోని వివిధ పత్రికల విలేకరులు స్థానిక పాలశీతలీకరణ కేంద్రం గెస్ట్ హౌస్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మండల విలేకరులు 18 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కొండమల్లేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్య ,వైద్యం ,రక్తదాన శిబిరాలు, విలేకరులకు అవగాహన శిక్షణ తరగతులు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చేదోడు వాదోడుగా ఉంటామని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తామని తెలిపారు.కొండమల్లేపల్లి లో ప్రెస్ క్లబ్ నిర్మాణం, కొండమల్లేపల్లి మండల అభివృద్ధికై చర్చా వేదికలు, వీటితోపాటు సామాజిక సేవా కార్యక్రమంలో ముందుంటామని పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు,రాజకీయ నాయకులు మా నూతన ప్రెస్ క్లబ్ సంఘానికి చేదోడు వాదోడుగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఏరుకొండ. రాము(ఆంధ్రప్రభ) ,ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి.ముత్యాలు, (నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా నంద్యాల వెంకటేశ్వర్లు (వార్త), సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె మొయినోద్దీన్(జనం సాక్షి), కోశాధికారిగా సిలివేరు శ్రీధర్ (ప్రజాపక్షం), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 1)చేపూరి.కార్తీక్ (సూర్య), 2) భూతరాజు. ఆంజనేయులు (వెలుగు వి6), కమిటీ సభ్యులుగా



పెద్దశెట్టి. మహేందర్ (మనతెలంగాణ), కుంభం .గిరి గౌడ్ (విశాలాంధ్ర), కొర్ర .నాగరాజు (గిరిజన సంస్కృతి), రమావత్. సేవా నాయక్ (ప్రజాజ్యోతి) తోటపల్లి. శ్రీనివాస్(నమస్తే న్యూస్), భూతరాజు .సైదులు (లోకంతీరు ), ఆడెపు .సతీష్(శనార్తి న్యూస్), పి .శేఖర్ (సామాజిక తెలంగాణ), యండి .ఖదీర్ (మనసాక్షి), ఖాదర్ (అక్షర విజేత ), జాగటి జనార్దన్ (దిశ ), లను ఎన్నుకోవడం జరిగింది.

## సీపీఎం పార్టీ గడపగడపకు ప్రచారం

నాంపల్లి, ఏప్రిల్, 26(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో అదేవిధంగా



బోయగూడెంలో సీపీఎం పార్టీ శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం కలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతతత్వాన్ని పెంచి పోషిస్తుందని దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు. కేవలం ఆదాని అంబానీ లాంటి వారికే దేశ సంపద దోచి పెడుతున్నారని విమర్శించారు. దేశంలో వామపక్షాల బలం పెరిగితేనే పార్లమెంటులో పేద ప్రజల వాణి సీపీఎం పార్టీ ఎంపీలు కొట్లాడ గలుగుతారని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం ఎర్రజెండా మోస్తూ పనిచేస్తున్నటువంటి కార్మిక, కర్షక సమస్యలు పరిష్కారం కోసం అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ఒకే జెండా ఒకే పార్టీ అని నిర్ణయించి ప్రజల మధ్య ఉన్నటువంటి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కర్నే వెంకన్న, నాంపల్లి శంకర్, కే యాదయ్య, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు బిజెపి కూటమినీ ఓడించాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) రాజ్యాంగ పరిరక్షణకు బీజెపి కూటమి ని ఓడించి వామపక్ష లౌకిక



ప్రజా తంత్ర శక్తులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు .శుక్రవారం కోదాడ లోని సుందరయ్య భవన్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014లో అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదన్నారు. దేశంలో మతం పేరుతో మారణ హోమం సృష్టించి దళితులు ,గిరిజనులు మహిళలపై దాడులు చేసారని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో మోడీ దేశాన్ని సర్వనాశనం చేసి స్వదేశీ విదేశీ పెట్టకూడదారులకు ఊడిగం చేశారని వారు విమర్శించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తీసివేయాలని కుట్రలో భాగంగా ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని ఫెడరలిజాన్ని రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధర పెంచి రైతాంగం పేద ప్రజలు తీవ్రమైన బారాలు మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. తన ఎన్నికల వాగ్దానంలో నల్లధనం వెనక్కి తెస్తానని చెప్పి దాన్ని అమలు చేయకపోగా నల్ల కుబేరులకు దేశాన్ని దోచిపెడుతున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రాన్ని టిఆర్ఎస్ అప్పులపాలు చేసి రాష్ట్రాన్ని అంధకారంలో కెసిఆర్ నెట్టారన్నారు. రాజ్యాన్ని రక్షించుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో మోడీ సర్కార్ను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కోదాడ పట్టణం సిపిఎం పార్టీ సభ్యురాలు కుక్కడపు నళిని తదితరులు పాల్గొన్నారు

## దెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారిచే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరము

### రవాణాసదుపాయంతో పాటు , భోజనం, మందులు పంపిణీ

పాలక వీడు, ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం వారి సౌజన్యంతో బాలాజీ హాస్పిటల్స్ , మిర్యాలగూడ వారిచే ది 26-04-2024 శుక్రవారం రోజున డెక్కన్ సిమెంట్స్ కర్మాగార ఆడిటోరియం నందు పరిసర గ్రామాల ప్రజల కోసం, మహిళల ఆరోగ్యం, ఎముకల వ్యాధులు, రక్త పోటు, మధుమేహం, నరాల



సంబంధ సమస్యలు, సాధారణ వ్యాధులకు సంభందించిన నిపుణులైన డాక్టర్ లచే వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్) యన్.శ్రీనివాస రాజు ప్రారంభించారు, ప్రారంభ అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య రక్షణ ద్వారా మన కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని తెలిపారు, మెరుగైన ఆరోగ్యం తో కూడిన కుటుంబ వ్యవస్థ కలిగిన దేశం ఎల్లప్పుడు సుసంపన్నంగా ఉంటుందని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్(పి%డ% ఏ) నాగమల్లేశ్వరరావు తెలిపారు.ఇట్టి వైద్య శిభిరంలో బాలాజి హాస్పిటల్స్ డాక్టర్లు అభిషేక్,డాక్టర్ మల్లికార్జున్,డాక్టర్ నాగేందర్, డాక్టర్ నవీన్ కుమార్, ల్యాబ్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సేవలందించగా, సుమారు 300 మంది పరిసర గ్రామాల ప్రజలు డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్య వారు అందించిన రవాణా సౌకర్యం, ఆహారంతో పాటు,డాక్టర్ల చే సూచించబడిన మందులను ఉచితముగా పొందిన వారు హర్షం వ్యక్తం చేశారు.

## జోరుగా బిజెపి కార్యకర్తల ఎన్నికల ప్రచారం

### కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

తుంగతుర్తి ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసింది, బిజెపి ఒక్కటేనని అన్నారు.బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యమని తెలియజేస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలను అమలు చేస్తామని చేయకుండా ప్రజలను నయవంచన చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అందుకు పార్టీ కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



పులుసు వెంకటనారాయణ, పూస పెల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అంబటి రమేష్, మాజీ ఎంపీటీసీ పులి పంపుల సైదులు, ఉప్పుల లింగయ్య,పొడేటి సాయికృష్ణ, బొంకూరి నవీన్, వీరయ్య, వెంకన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాష్ట్ర స్థాయి
# ఒలింపియాడ్‌లో రాణించడం అభినందనీయం
– ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి



**సిరికొండ, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలలో పాల్గొని ప్రతిభను, సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ లోహరాణించడం అభినందనీయమని ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌హాబి. బిక్షపతి అన్నారు. ఈ అభ్యాస్ అకాడమీ, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (సాట్ ) – 2023 ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. పాఠశాలకు చెందిన జి. దీక్షిత్, సి. హెచ్. కృతిక, జి. అద్వైత్ రెడ్డి, యం. విష్ణు, సి. హెచ్. రిషిత్ లకు సి. ఐ. ప్రత్యేక జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగాహా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. బిక్షపతి మాట్లాడుతూ ఒలింపియాడ్ లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల సంపూర్ణ వికాసానికి దోహదపడతాయని, విషయ పరిజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జి,సామాజిక, సాంకేతిక అవగాహనతోనే రాణించుట సాధ్యమని, నేటి పోటీ ప్రపంచంలో చదువు,సాంకేతిక నైపుణ్యత విద్యార్థుల విజయాలకు సోపానాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, గొప్ప లక్ష్యంతో చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, గంగారెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాపూర్, కునేపల్లిలో కాంగ్రెస్ ప్రచారం



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26 :** మండలంలోని కళ్యాపూర్, పూణే పల్లి గ్రామాలలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించినట్లు మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం గ్రామాలలో లోని చెరువుల్లో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో చేపట్టిన రెండు నెలల్లో నాలుగు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని ,ఎన్నికల నియమవళి సందర్భంగా దృష్టిలో పెట్టుకొని మరో రెండు పథకాలను అమలు చేయలేదని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి రాగానే మరో రెండు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, రైతులకు ముఖ్యంగా రుణమాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు సాయ రెడ్డి, ధనుంజయ్, జావీద్, రాములు, ఓడ్డెక్క మోహన్, సాయినాథ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, వెంకట్, వేణు, సాయిలు, కృష్ణ, కిరణ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ అన్యువల్ డే సెలబ్రేషన్స్



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 26** మాక్లూర్ మండలం చిక్లీ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ ఆన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఈ నెలలో ఉన్న సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు అలరించారు.ఈ సందర్భంగా తల్లులతో అంగన్వాడీ టీచర్లు శమంత,శుభాషిణి పిల్లలకు ఏ టు జెడ్ వరకు అక్షర పరిచయాలు ఆటలు, కథలు, సృజనాత్మకత, మంచి అలవాట్లు,భాష పరిచయం, ఇంగ్లీష్, తెలుగు, శాస్త్రీయ పరిజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు స్కూల్ డే లో సంవత్సరం మొత్తం నిర్వహించినవి పిల్లలతో చేపించి తల్లులకు చూపించడం జరిగింది.అలాగే అంగన్వాడీ కేంద్రలకే పిల్లలను పంపించాలని కోరమైనది.ఏప్రిల్ నెలలో జరిగే ఆన్యువల్ డే లో పిల్లలతో డ్యాన్సులు చెపించనైనది.పిల్లలకు మూడు నెలలకు ఒకసారి అసెస్మెంట్ కార్డ్ లలో పిల్లలు చేసిన యాక్టివిటీస్ మీద స్టార్స్ గుర్తించి వారికి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు సర్టిఫికెట్ ఇచ్చి పిల్లలను సంసిద్ధం చేయడం జరుగుతుందని టీచర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ కార్యదర్శి యెండల రాజేష్, కరోబారి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో
# 3వ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం
– ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26** రాష్ట్రంలో ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన కంచర్ల అఖిల అనే విద్యార్థిని నీ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అఖిల గత రెండు రోజుల క్రితం వెల్లడించిన ఇంటర్ ఫలితాలు బైపిసి లో 990 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ అమ్మాయిని అభినందిస్తూ సన్మానించారు. గతంలో ఈ అమ్మాయి అనారోగ్యానికి గురైతే మాజీ ఎమ్మెల్సీ కవిత ద్వారా 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి వైద్య సేవలు అందించారు. అనారోగ్యంతో ఉన్న బాలిక ఆరోగ్యం మెరుగు అవడం తిరిగి ఇంటర్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంపల్లి మహేందర్ రెడ్డి, స్థానిక జెడ్పిటిసి నరసింహులు, మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు సాయ గౌడ్, గైన్ రమేష్, బాల్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్ ని గెలిపించాలని ప్రధానమంత్రి మోది అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను గెలిపిస్తే జహీరాబాద్ నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అట్టడుగు ప్రజలకు అండగా నిలిచిందన్నారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజా గౌడ్, కార్యదర్శి మల్లేష్, బూత్ అధ్యక్షుడు కిష్టయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడవకుండా టార్పలినులు కప్పుకోవాలి
– జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26** అకాల వర్షాలు కురిస్తే రైతులు ధాన్యం తడువకుండా టార్పాలిన్లు కప్పుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, లింగాయపల్లి, రాజంపేట మండలం పొందుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో మాట్లాడారు. రైతులకు సరిపడా టార్పాలిన్లను అందించాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ వసతి కల్పించాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని చెప్పారు. ల్లాలో 350 దాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 290 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 17,810 మంది రైతుల నుంచి 109489 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం విలువ రూ. 241.21 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ. 124.39 కోట్ల రూపాయలు జమ చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ వెల్లడించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, జిల్లా ఇంచార్జ్ పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామం లో నారెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు జడ్పీటీసీ నారెడ్డి మెహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనారోగ్యం తో కాలం చేసిన కూడలి బాలరాజ్ కుటుంబానికి 50 కీలో ల బియ్యం. 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మద్దికుంట దయానంద్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఎల్లము, గ్రామ అధ్యక్షులు సల్మాన్, నీమీలే రాజు, తలరీ నర్సింలు, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు
# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి
– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26** పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని యెన్.ఐ.సి. కేంద్రంలో జుక్కల్, యెల్లారెడ్డి, కామారెడ్డి నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ నియోజక వర్గంలోని మూడు మండలాలో ఏర్పాటు చేస్తున్న 913 పోలింగ్ కేంద్రాలకు గాను ఎన్నికల కమీషన్ రూపొందించిన ఆన్ లైన్ సాఫ్ట్ వెర్ ద్వారా 20 శాతం అదనంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ సిబ్బందితో 1,093 బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. అదేవిధంగా 30 శాతం అదనంగా మొదటి విడత 85 మంది మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా వర్చువల్ విధానంలో సంగారెడ్డిలో ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఉన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని, వారు నిశితంగా పరిశీలించారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, దివ్యంగులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలకు కూడా పోలింగ్ సిబ్బందిని కేటాయిచామని కలెక్టర్ తెలిపారు. 4,388 మంది పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేస్తున్నామని సాధారణ పరిశీలకులకు తెలిపారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ రాజారామ్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి వరద రెడ్డి, రాష్ట్ర యెన్.ఐ.సి. అధికారి రవి, జిల యెన్.ఐ.సి అధికారి శ్రీకాంత్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలవేళ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26.** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డు కు చెందిన గోసంగి కులానికి చెందిన 150 మంది యువకులు గోసంగి సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లెం సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో గోసంగి కులానికి చెందిన యువకులు 100 పైగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినందుకు గోసంగి సంఘ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలలో 5 పథకాలు అమలు చేయడం జరిగిందని వచ్చే ఎన్నికలలో జహీరాబాద్ ఎంపి అభ్యర్థిగా సురేష్ షట్కర్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, యువజన విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, రామారెడ్డి మండల జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి. కౌన్సిలర్స్ అన్వర్,14 వ వార్డు ఇంచార్జ్ మైత్రి శంకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్
# కేసులో ఇద్దరికీ జైల్ శిక్ష

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 26** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఖదీర్ ఇద్దరికీ జైల్ శిక్ష విధించినట్లు మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపిన గుత్పా తండాకు చెందిన ఇస్లవత్ నరేష్,మాణిక్ భండారు గ్రామానికీ చెందిన మాగ్గిడి ప్రకాష్ లకు రెండు రోజుల జైల్ శిక్ష విధించారని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో
# గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక





**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26** శుక్రవారం కామారెడ్డి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని పున్న రాజేశ్వర్ తెలిపారు.

## జహీరాబాద్ పార్లమెంట్
# నియోజకవర్గ పరిశీలకులు మోతిలాల్ షెటే



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26.** శుక్రవారం కామారెడ్డి జిల్లాకు వచ్చిన జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గ పరిశీలకులు మోతిలాల్ షెటే, (ఐ.ఆర్.ఎస్. 2014) (మోతిలాల్ షెటే) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ సింధు శర్మలు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు, వ్యయ నిర్వహణ కమిటీ, సహాయ వ్యయ పరిశీలకుల నియామకం, వ్యయ మానిటరింగ్ చేస్తున్న తీరుపై వారికి వివరించారు.

## కామారెడ్డిలో 70 గ్రాములు,
## నిజామాబాద్‌లో 3. కిలోల 480 గ్రాముల గంజాయి స్వాధీనం
– ఎక్సైజ్ సూపరిండెంట్ రవీందర్ రాజు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్ 26** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం ఎక్సైజ్ ఎస్సై విక్రం నమ్మశక్యమైన సమాచారంతో నిజాంసాగర్ ఎక్స్ రోడ్లో గల ఆంజనేయ టీ పాయింట్, పాన్ షాప్ లో తనిఖీ చేయగా 10 గ్రాములకు ఒక పాకెట్ చొప్పున ఏడు ప్యాకెట్లు లభించాయని ఎక్సైస్ సూపర్డెంట్ రవీందర్ రాజు తెలిపారు. శుక్రవారం కామారెడ్డి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రంకు నిజాంసాగర్ ఎక్స్ రోడ్ లో ఓ టి పాయింట్లు గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో వెంటనే తన సిబ్బందిని తీసుకుని ఆ కొట్టు నడుపుతున్న కడారి స్వామి నీ ప్రశ్నించి, టీ పాయింట్ లోకి వెళ్లి తనిఖీ చేయగా ఏడు ప్యాకెట్లు లభించాయని వెంటనే అతనిని కార్యాలయానికి తరలించి కామారెడ్డి ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ విజయకుమార్ ఆదేశాలతో విచారించగా తాను నిజామాబాద్ లో ఆటోనగర్ ల ఉండే ఫరీదా బేగం వద్ద తాను కొనుగోలు చేసి తీసుకోవచ్చానని తెలపడంతో వెంటనే నిజాంబాద్ కు వెళ్లి ఆటోనగర్లో ఫరీదా బేగం ఇంట్లో తనకి చేయగా మూడు కిలోల, 480 గ్రాముల గంజాయి లభించింది అన్నారు. ఈ గంజాయి లో రెండు రకాలు ఉంటుందని ఒకటి శీలవతి ఎక్కువ ధరకు విక్రయించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తమకు దొరికింది సీలావతి జాతికి చెందిన గంజాయి అన్నారు. దీని విలువ 500 గ్రాములకు 10,000 వరకు ఉంటుందని, ఇదే గంజాయి బొంబాయిలో విక్రయిస్తే 500 గ్రాములకు 50 వేల వరకు వస్తుందన్నారు. ఫరీదా బేగం ను ఎక్కడ నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతున్నావని ప్రశ్నించగా తాను నాందేడ్ నుంచి తీసుకు వస్తున్నానని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు యువత వీటివల్ల ఎక్కువగా నష్టపోతున్నారని వీరిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. గతంలో ఫరీదా బేగం ఒక కిలో, 500 గ్రాముల గంజాయితో పట్టుబడి ఆమెపై నిజాంబాద్లో కేసు ఉన్నట్లు ఆయన తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్ పోలీసులకు ఈ సమాచారాన్ని అందించమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ హనుమంతరావు, కామారెడ్డి ఎస్ హెచ్ ఓ విజయ్ కుమార్, సిఐ విక్రమ్, ఎక్సైస్ శాఖ సిబ్బంది ఉన్నారు.



# మెదక్ పార్లమెంట్‌లో త్రిముక పోటీ

- బరిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ,భాజపా లు
- హ్యాట్రిక్ కోసం బిఆర్ఎస్ ప్రయత్నం
- ఎలాగైనా గెలుపు తనదేనంటున్న
- బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు
- బీసీబిడ్డను ఒకసారి ఛాన్స్ ఇవ్వండి
- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు







ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : మెదక్ పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మెదక్ స్థానం నుండి భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు బరిలో నిలిచాయి. వివిధ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు సైతం ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నుండి అభ్యర్థులు పోటీ పడనున్నారు.కాగా బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మిన బంటు ఎమ్మెల్సీ మాజీ ఐఏఎస్ వెంకట్ రాం రెడ్డి , కాంగ్రెస్ నుండి నీలం మధు , బిజెపి నుండి ఎం రఘునందన్ రావు లు బరిలో ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో ముక్కోనపు పోటీతో ఒకరు తలపండిన నేతగా విజయం సాధించి మోడీ కీ కానుక ఇవ్వాలని అడుగులు వేస్తున్న రఘునందన్ రావు , మరొకరు ఉమ్మడి జిల్లా కు సుపరిచితుడు ఎమ్మెల్సి కేసీఆర్ అనుంగ శిష్యుడు వెంకట్ రాంరెడ్డి కాగా ఇంకొకరు పంచాయతీ నుండి ఎంపీ ఎన్నికలలో ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో బరిలో నిలిచిన నీలం మధు లు ఎవరిని తక్కువ అంచనా వేయా ల్సినా పరిస్థితిలేదు. కాగా గెలుపు పై ఎవరి అభిప్రాయం వారు వ్యక్తం చేస్తున్నారు. ముమ్మరంగా పర్యటన చేస్తూ వారి వారి పార్టీలకు ఓటు వేయాలని ఓటర్ల ను అభ్యర్థిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పక్షాన నిలబడిన అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి విజయం సాధించాలని దృక్పథంతో జిల్లా ఇన్చార్జి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సెగ్మెంట్ లలో రోడ్ షో లు చేపడుతూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. గత పదేళ్ల పాలనపై ప్రభుత్వ వ్యతిరేకతను తన ఖాతాలో వేసుకొని విజయం సాధించాలని ధోరణితో ప్రజలకు చేసిన సేవలు సహాయ సహకారాలు తనను ఎలాగైనా గెలిపిస్తా యనే ధీమాతో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పోటాపోటీగా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రం ఏర్పడే వరకు అహర్నిశలు కృషి చేసినటువంటి యువకులు విద్యావంతులు ఉద్యోగ సంఘాలు ఈ ఎన్నికల్లో ఎవరికి అవకాశం ఇస్తే బాగుంటుందని ఆలోచన పార్లమెంట్ పరిదిలో ప్రతి ఒక్కరిలో ఉత్పన్నమవుతున్న అంశం. యువకుడు బలహీన వర్గాల బిడ్డ నీలం మధు పఠాన్ చెరువు వాస్తవ్యులు అధికార పార్టీ నుండి బరిలో ఉన్నందున గట్టి పోటీని ఇచ్చే అవకాశాలు లేకపోలేవని సీనియర్ రాజకీయ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్లు ముగిసి రెండు రోజులు గడుస్తుండడంతో ఉమ్మడి జిల్లాలోని పార్లమెంట్ లోని సంగారెడ్డి, పఠాన్ చెరువు, నర్సాపూర్, మెదక్, దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలు ఉన్నాయి. ఐతే మెదక్ సెగ్మెంట్ లొ మాత్రం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు.ఆరు స్థానాలలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ల ప్రా తినిధ్యం వహిస్తున్నారు. ఐతే పార్లమెంట్ మొత్తం లో 18 లక్షల పైచిలుకు ఓట్లు ఉన్నాయి. కాగా జిల్లా ఇన్చార్జి మాజీ మంత్రి హరీష్ రావు పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నాయకులకు టచ్‌లో ఉంటూ తగు సూచనలు చేస్తూ ఎలాగైనా ఈసారి వెంకట్ రాంరెడ్డిని గెలిపించాలని పదేపదే ఫోన్లో సూచనలు ఇస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, అలాగే డీసీసీబీ చైర్మన్ చిట్టీ దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,వంటి నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించడంలో కాంగ్రెస్ అగ్రనేతలు మరో ముందడుగు వేశారు. నాయకులు మారిన కార్యకర్తలు ఎవరు గతం లొ ఎవరు వెళ్ళలేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉంది కాబట్టి మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మైనంపల్లి హన్మంత్ రావు సమక్షంలో చేరుతున్నారు.భారస అసమ్మతి వర్గంతో పాటు గత ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను తన వైపు తిప్పుకోవడానికి మైనంపల్లి హన్మంత్ రావు, అభ్యర్థి నీలం మధు లు అహర్నిశలు ప్రచారం నిర్వహిస్తూ కృషి చేస్తున్నారు. అందరి కంటే ముందే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు తన ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఈ సారి అవకాశం కల్పించి మెదక్ స్థానం మోడీకి గిఫ్ట్ గా ఇచ్చి అవసరమైన నిధులు కేంద్రం నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని మండలాలలో తన ముమ్మర ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో దామోదర్ రాజానర్సింహా, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ ల నేతృ త్వంలో బీసీలను అంతా ఏకం చేసి అభ్యర్థి నీలం మధు తన సత్తాను చాటాలనుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థించనున్నట్లు తెలిపారు. కాగా ఇదివరకు ప్రతిపక్ష పార్టీలో ఉన్న అగ్ర నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తు ఓటర్లను కాంగ్రెస్ వైపు తీసుకెళ్తాడని టాక్ వినిపిస్తుంది. బీసీ బిడ్డ కనక ఇప్పటివరకు పార్లమెంట్ నియోజకవర్గంలో అగ్రవర్ణాలకే తప్ప బీసీలకు అవకాశం రాలేదని అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్ల ను అభ్యర్థిస్తున్నారు .రెండు రోజుల క్రితం నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉప సంహారణ ముగిసిన తర్వాత ప్రచారం ఊపందుకునే పరిస్థితి నెలకొంది. అయితే వెంకట్ రాంరెడ్డి, రఘునందన్ రావు, నీలం మధు లు ముగ్గురు బరిలో నిలవడంతో పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ సారి పోటీ రసవత్తరంగానే జరుగునుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా పార్లమెంట్ పరిధిలో ని ఆరు నియోజకవర్గాలలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. సిద్దిపేట గజ్వేల్ దుబ్బాకల నుండి లక్ష మెజార్టీ ఇస్తానంటున్న మాజీ మంత్రి హరీష్ రావు అదే జరుగుతే నర్సాపూర్ ,పటాన్చెరువు సంగారెడ్డి లలో అత్యల్ప ఓట్లు సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం ఖాయం అనే ధీమా బారాస అగ్ర నేతల్లో నెలకొంది. ఎలాగైనా హరీష్ రావు చాలెంజ్ ను సీరియస్ గా తీసుకుంటున్న మైనంపల్లి హనుమంతరావు తక్కువ మెజార్టీతోనైనా నాటి ఇందిరమ్మ స్థానం మెదక్ ను కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటామని స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తలను తన వాగ్దాటితో ఆకట్టుకునే చతురత ఉన్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ఎలాగైనా ఈసారి మెదక్ స్థానాన్ని కమలం కైవసం చేసుకుని ప్రధాని మోడీకి గిఫ్టుగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని అంటున్నారు.కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఉండడంతో రెండింటి వైపై ప్రజలు ఆసక్తి కనబరుస్తారని కాంగ్రెస్ భాజపా అగ్ర నాయకుల విశ్లేషణ. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికలలో త్రిముఖ పోటీ రసవత్తరంగానే కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.


# నామినేషన్ల పరిశీలన పూర్తి

- మెదక్ పార్లమెంట్ పరిధిలో 54 మంది అభ్యర్థుల నామినేషన్ దాఖలు
- 53 అభ్యర్థుల నామినేషన్ ఆమోదించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్
- (01) ఇండిపెండెంట్ అభ్యర్థి కళ్ళు నరసింహులు గౌడ్ సంగారెడ్డి నామినేషన్ తిరస్కరణ
- పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి
- ప్రశాంతంగా పారదర్శకంగా ఎన్నికలు జరుగాలి
- ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్క్తోటి




ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి: ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సమీర్ మాధవ్ కుర్క్తోటి, పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన చేపట్టగా.. పలు పార్టీల అభ్యర్థులు హాజరయ్యారు.మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ కు 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 53 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని(01) నామినేషన్ తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ లోని ఆర్. ఓ.కార్యాలయం లో శుక్రవారం కొనసాగిన స్క్రూటినీ ప్రక్రియ స్క్రూటినీ లోఅవలంబించనున్న విధానాలను నామినేషన్ వేసిన అభ్యర్థులకు తెలియజేసిన రిటర్నింగ్ అధికారి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు ఆర్ ఓ సూచించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 25 వరకు కొనసాగిన నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 54 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కళ్ళు నరసింహులు గౌడ్ ఎన్నికల నియమావళి ప్రకారం కొత్త ఓటర్ల లిస్టు, పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్, ప్రపోజల్స్ సరైన పత్రాలు సమర్పించని సందర్భంలో స్క్రూట్ నీలో భాగంగా నామినేషన్ను తిరస్కరించడం జరిగిందని వివరించారు. 53 మంది నామినేషన్లను ఆమోదించడం జరిగిందని చెప్పారు.రేపు కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ఉంది కాబట్టి నామినేషన్ ఉపసంహరణకు చేసుకునేవారు. ఈరోజు 5 గంటల తర్వాత నుండి ఉపసంహరణ ఫామ్ సబ్మిట్ చేయవచ్చని, తదుపరి 29 సోమవారం సబ్మిట్ చేయాలని చెప్పారు.అభ్యర్థి వ్యయానికి సంబంధించి సంబంధించిన పుస్తకాలు అభ్యర్థులకు అందజేయడం జరిగిందన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించినప్పుడు ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. అభ్యర్థుల ఖర్చులు ఆ అకౌంట్ ద్వారానే నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ ఏజెంట్ రాండిమైజేషన్ ప్రక్రియలో హాజరుకావాలని అసెంబ్లీ కాన్స్టెన్సీ పరిధిలో పోలింగ్ స్టేషన్స్ అలాట్మెంట్ చేయడం జరిగిందని ఈవీఎం రిలేటెడ్ కార్యక్రమాల్లో పాల్గొనడానికి పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియలో 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు 40% పైబడిన వికలాంగులకు ఫారం 12 డి అందజేయడం జరిగిందని ఏ రోజు ఎక్కడ హోమ్ వోటింగ్ జరుగుతుందనే పూర్తి వివరాలు లిస్ట్ అందజేయడం జరుగుతుందన్నారు.బూత్ లెవెల్ ఏజెంట్ హాజరై ఓటింగ్ ప్రక్రియను పరిశీలించవచ్చని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు ఆర్డీవో నరసాపూర్, ఆర్డీవో మెదక్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో పోస్టల్ ఓటింగ్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు .ఈ ఓటింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుందనే విషయాన్ని పరిశీలించవచ్చని అన్నారు ప్రతిరోజు నివేదికల మీద పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సంతకాలు చేయవలసి ఉంటుందని అన్నారు. క్రిమినల్ కేసులు వివరాలుకి వస్తే ముగ్గురు అభ్యర్థులు క్రిమినల్ కేసులు ఉన్నాయని రఘునందన్ రావు (బిజెపి) నీలం మధు( కాంగ్రెస్) వెంకటరామిరెడ్డి (బి ఆర్.ఎస్) మూడుసార్లు న్యూస్ పేపర్లో వారికి ఇచ్చిన సి 1,సి 2,సి 3 ప్రొఫార్మాలు ప్రచురణ చేయాల్సి ఉంటుందని దానికి సంబంధించిన తేదీలు కూడావారికి నామినేషన్ పేపర్లు సబ్మిట్ చేసినప్పుడే చెప్పడం జరిగిందని అన్నారు. ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించినప్పుడు తప్పనిసరిగా ఏఆర్ఓ నర్సాపూర్, ఏఆర్ఓ మెదక్ 48 గంటల ముందు అనుమతి కొరకు సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేయవలసి ఉంటుందని 24 గంటలు లోపు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనుమతి లేకుండా ఎన్నికల నియమాలు ఉల్లంఘించి ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న సంబంధిత అభ్యర్థిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులుగా సమీర్ మాధవ్ కుర్క్తోటి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోఎన్నికల సమర్థవంతంగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారి తీసుకుంటున్న చర్యలు ,చెక్పోస్టుల ద్వారా తనిఖీలు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల నమోదు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఇదే ఒరవడి కొనసాగించిఎన్నికలు ప్రశాంతంగా ముగిసే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఆగష్టు15 లోపు రుణమాఫి చేస్తాం



## - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

జగదేవపూర్, ఏప్రిల్26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో బిఆర్ఎస్ కు పట్టిన గతే కేంద్రంలో బిజెపికి పడుతుందని దేవాదాయ శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ లో ఒక కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ. తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యం అని, అభివృద్ధి చేయని కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు తిరస్క రించారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రైతు, ప్రజా సమస్యలు లేవనెత్తకుండా సమావేశాలు ముగిసే వరకు ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ దొడ్డి దారిన వెళ్లి రైతులను కలిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అపోహలు సృష్టిస్తున్నారని వాపోయారు. మెదక్ పార్లమెంటు పరిధిలో అత్యధిక మెజార్టీ వచ్చేది కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నుండే అని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను ఎత్తివేయాలని చూస్తుందని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు బిజెపికి ఓటు వేయవద్దని సూచించారు. అభివృద్ధి, కంపెనీలు, సంక్షేమ పథకాలు అందించామని చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి పోయి దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే సంస్కృతి మొదలైందన్నారు. అసంపూర్తిగా ఉన్న గుడిలో బాలరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించారని, దేశానికి అరిష్టమని పండితులు చెప్పినప్పటికీ మోడీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్వార్థం కోసం, ఎలక్షన్ల కోసం మోడీ నాటకం ఆడారని, మోడీ ఆడిన నాటకాన్ని ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు గ్రహించారని ఆ ప్రాంతంలో బిజెపి కొట్టుకపోతుందని గ్రహించి దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువ సీట్లు గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. 9 ఏళ్ల బిజెపి పాలనలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, ఈ ప్రాంతానికి ఎన్ని కంపెనీలు తెచ్చి నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించారో రాష్ట్ర బిజెపి నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. యాక్సిడెంట్లు, అనారోగ్యంతో మృతి చెందిన వారిని లెక్కగట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కెసిఆర్ అనడం హాస్యాస్పదం అన్నారు. ఆగస్టు 15లోగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలను నెరవేరుస్తారని, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. చాలెంజ్ లు చేయడం గొప్ప కాదని వాటిని నిలుపుకోవాలని సూచించారు. తెలంగాణలో వరదలు, కొండగట్టులో బస్సు ప్రమాదం, మహిళలపై వేధింపులు జరిగితే పరామర్శించి బాధితులకు పరిహారం ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు నాలుగు నెలల ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, హనుమంత, జనార్దన్ రెడ్డి, బంగారు రెడ్డి, రమేష్ గౌడ్, నాయిని యాదగిరి, ధర్మారం మల్లేశం, గాడిపల్లి భాస్కర్, నర్సింహ రెడ్డి, శ్రావణ్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# మాయ మాటలు నమ్మొద్దు

## ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి




జగదేవపూర్, ఏప్రిల్26(ప్రజాజ్యోతి): నీళ్లు ఉన్నా ఇవ్వలేని దుస్థితి, కరెంట్ ఉన్నా సరఫరా చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం చెందిందని ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. జగదేవపూర్ లో పీర్లపల్లి మాజీ సర్పంచ్ అంకిల్ల యాదిరెడ్డి ఏర్పాటు చేసిన రుద్ర ట్రేడర్స్ షాప్ ను ఎమ్మెల్సీ డా: వంటేరు యాదవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ లో గోదావరి జలాలు పారించి తాగు, సాగు నీటి గోస తీర్చిన ఘనత కేసీఆర్ కె దక్కిందన్నారు. 4 మాసాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేయక పోగా, ఉన్న కరెంటు, నీళ్లు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు నేడు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మాయ మాటలు చెప్పిన రఘునందన్ రావుకు దుబ్బాక ప్రజలు బుద్ధి చెప్పారని, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు. జిల్లా కలెక్టర్ గా సిద్దిపేటను దేశంలోనే టాప్ 10 కు తీసుకుపోవడం జరిగిందన్నారు. కలెక్టర్ గా ఉన్న పరిపాలనా అనుభవంతో మీ పనులు సులభంగా పరిష్కారతాయన్నారు. నా లెక్క లక్ష్యం యువతీ యువకులను తీర్చి దిద్దడం కోసమే గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో యువతీ యువకులకు ఉచితంగా కోచింగ్ కేంద్రాలు, వృత్తి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి నిరుపేదలకు ఉచితంగా అందిస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుణ గుణాలను చూసి ఓట్లెయ్యాలని ఆయన కోరారు. జగదేవపూర్ ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడి అభివృద్ధి లో తన భాగస్వామ్యం ను గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కి ఇచ్చిన మెజారిటీ తనకు ఇవ్వాలని కోరారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ లా గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలని కోరారు. అలాగే నిరుపేద యువతీయువకులకు మేలు చేసే విధంగా ఏర్పాటు చేయనున్న 100 కోట్ల ట్రస్టు ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ రంగారెడ్డి, ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపిటీసి కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, నాయకులు నరేష్, చంద్రం, సంతోష్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, దర్గయ్య, కనకయ్య, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, వెంకట్ రెడ్డి, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కవిత వివాహానికి ఆర్థిక సహాయం

## ఎంపీపీ - జడ్పీటీసీ

మర్కూక్ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి) మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి మర్కూక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ )పాండు గౌడ్ జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రంలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన వంతు చేతనైనా సాయం చేయడంలో సంతృప్తి కలుగుతుందనీ ఆపద సంపదలలో తోడుగా ఉండడం మా భాద్యతయని అన్నారు వారితో పాటుగా మేర వెంకటేష్ దొడ్డ చారి మల్లేశం రాజు శేఖర్ తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల పట్టణ చేర్యాల మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అమలు చేస్తున్న పథకాలుకు ఆకర్షితులై సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై భారీగా చేరుతున్నట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అందించే ప్రతి పథకాన్ని అర్హులైన పేదలందరికీ అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు టిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయకుండా ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు పార్టీలో చేరిన వారిలో చేర్యాల పట్టణం మండలము,కొమురవెల్లి,మండలాలకు చెందిన పలువురు, కాంగ్రెస్ పార్టీలో చేరారు ముస్త్యాల కిష్టయ్య, కందుకూరి ఉపేందర్,మద్రిముస్త్యాలకు చెందిన బొడిగం చంద్రారెడ్డి, అడ్వకేట్ భూమిగారి మనోహర్, తాటికొండ సదానందం మల్లిగారి సూరయ్య, బండ అశోక్, ముస్త్యాల కిషోర్, గణపురం బాలస్వామి, గణపురం కళాధర్, కాశేగుడిసెలు తాజా మాజీ సర్పంచ్ సమీర్, షేక్ బాబా, పోరండ్ల వెంకటేశ్వర్లు, బండి శీను తదితరులు పార్టీలో చేరారు.

# జహీరాబాద్ పార్లమెంట్ లో 14 అభ్యర్థుల 18నామినేషన్ల తిరస్కరణ

* ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి



జహీరాబాద్, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి న్యూస్ ) లోక్ సభ అభ్యర్థుల నామినేషన్ల లలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు, 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకుల గోపాల్ జి తివారి (ఐఏఎస్ ) సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రేని కలెక్టర్ మనోజ్, అభ్యర్థులు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దొంగ హామీలపై యుద్ధానికి బయలుదేరిన గులాబీ అధినేత కేసిఆర్



మర్కూక్ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ) బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎర్రవల్లి గ్రామ సమీపంలో తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నేతలతో మహబూబ్ నగర్ పార్లమెంట్ ప్రచారానికి బయలుదేరారు. ముందుకు పోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్ మెడలు వంచి, దొంగ హామీలతో ప్రజలను బురిడీ కొట్టించిన కాంగ్రెస్ పార్టీ నీ ఓడించే దిశగా పయనమై షామీర్పేట్, షాద్ నగర్,బాలానగర్, జడ్చర్ల క్రాస్ రోడ్ మీదుగా మహబూబ్ నగర్ రోడ్ షోలో ప్రజారానికి తన ప్రచార వాహనం అయిన బస్సులో బయలుదేరారు.



# ఛలో గన్ పార్క్ బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

చిన్నకోడూర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): చలో గన్ పార్క్ బయలుదేరిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు పై అనుచిత వాక్యాలు చేయడంసరైనదికాదు.ఈసందర్భంగా వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసిన చాలెంజ్ కు స్వీకరించిన హరీష్ రావు.గన్ పార్క్ వస్తానని చెప్పి శుక్రవారంనిర్వహించేకార్యక్రమం .నిరంతర కృషివలుడు ప్రజల కోసం పరితపించే వ్యక్తి సిద్దిపేట అభివృద్ధి ప్రదాత తన్నీరు హరీష్ రావును రేవంత్ రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రోజుకు18గంటలు పనిచేస్తూ రాష్ట్రం తో పాటుగా సిద్దిపేటను అభివృద్ధి పథంలో నడిపిన మహా నాయకుడు చెప్పిన మాటకు ఇచ్చిన హామీలకు కట్టుబడని రేవంత్ రెడ్డి విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు డైరెక్టర్ మేడికాయల వెంకటేశం, ఎంపీటీసీల ఫోరం మండలఇట్టబోయినశ్రీనివాస్,అధ్యక్షులు సీనియర్ నాయకులు ముక్కీస సత్యనారాయణ రెడ్డి కోండం రవీందర్ రెడ్డి, దేవేందర్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, అనీల్ ,మాజీ సర్పంచ్ లు సందిల భద్రయ్య, మధు ,యూత్ నాయకులు పడిగే లింగములు ఉన్నారు.

## విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి)

చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొంద విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని మోమిన్ పేట మండల ఇంచార్జ్ మల్లేష్ యాదవ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డిఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండల పరిధిలోని అమ్రాది కుర్దు, అమ్రాది కలాం గ్రామాలలో



కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మైపాల్, బీజేవైఎం మండలాధ్యక్షుడు ఆ శిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, కార్యదర్శి నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, సంగమేష్, సంగారెడ్డి, గణేష్, విట్టల్ చెన్నారెడ్డి, రమేష్, శ్రీకాంత్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం..

పరిగి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలొ భాగంగా చేవేళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మద్దతుగా శుక్రవారం పూడూరు మండలం చీలాపూర్ గ్రామంలో



పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు స్థానిక నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆనందం, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పూడూరు మండల సొసైటీ ఛైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి కార్యదర్శులు పెంటయ్య, అజింపటేల్, గ్రామ అధ్యక్షుడు రామస్వామి, సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ రామకృష్ణా రెడ్డి, ఇమ్రాన్, సోషల్ మీడియా శివ, డైరెక్టర్ వెంకటయ్య, రవి, సీనియర్ నాయకులు, వెంకట్ రెడ్డి, గొవర్దన్ రెడ్డి, నారాయణ, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గడ్డ సుశీల చిన్న అంజన్న కుమారునివాహానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనందు

ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)

వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ మోమిన్ పెట్ మండలంలో పలు శుభ కార్యక్రమంలోపాల్గొన్నరు



దుర్గం చెరువు గ్రామానికి చెందిన గడ్డ సుశీల చిన్న అంజన్న కుమారుడు మల్లేశం. శ్యామల. వివాహానికి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దంపతులను ఆశీర్వదించారు మాజీ సర్పంచ్ తిమ్మాపురం గడ్డవెంకటయ్య. గడ్డ మల్లయ్య. గడ్డం అనోకు వరి కుటుంబీకులు స్నేహితులు శుభకార్యానికి పాల్గొని ఆశీర్వదించారు.

## పాలిసెట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత శిక్షణ

– పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్,

వికారాబాద్, జిల్లా ప్రతినిధి 26(ప్రజా జ్యోతి)

పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రవేశ పరీక్షక కొరకు విద్యార్థులకు ఉచిత



శిక్షణ ఇవ్వనున్నట్లు వికారాబాద్ జిల్లా పాలిసెట్ కోర్డినేటర్ , ప్రిన్సిపాల్ ఎం.పరమేశ్వర్ శుక్రవారం తెలిపారు. వచ్చే నెల 24న ప్రవేశ పరీక్ష ఉన్న నేపథ్య%శీ%లో వికారాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో మే నెల 1నుండి 21వ తేదీ వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మాదిగలను వంచించిన కాంగ్రెస్ ను ఒడిస్తం...!

మాదిగలకు మద్దతుగా నిలిచిన బీజేపీ నీ గెలిపిస్తాం..

కమలం పువ్వు గుర్తుకే మాదిగల ఓటు...!

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కై.. ఎమ్మార్పీఎస్ ఇంటింటి ప్రచారం...

ఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ

గజ్జల ప్రకాష్ మాదిగ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిది

బషీరాబాద్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంలో శుక్రవారం రోజు కోర్విచెడి,నవంధ్గి,గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ ఆధ్వర్యంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ . ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు పి. నర్సింలు మాదిగ ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల కళ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను సాకారం చేస్తున్న భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ గారికి అండగా ఉండాలని.మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై తాండూర్ నియోజకవర్గంలోని కోర్విచెడి - నావన్ది గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ గెలుపు మాదిగల గెలుపుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేసిన మోసాన్ని మాదిగలు తిప్పి కొడతారని ఈ పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్తామని అన్నారు...మాదిగలంతా బిజెపికి ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు మాదిగ, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ. కార్యదర్శి మహేందర్ మాదిగ. గుడిసె గోపాల్ మాదిగ.ఏమార్పిఎస్ బషీరాబాద్ మండల నాయకులు బసప్ప మాదిగ .సూర్య ప్రకాష్ మాదిగ. జగదీష్ మాదిగ ఆర్.ప్రవీణ్



మాదిగ. మూణ్యప్ప మాదిగ. బసప్పా మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మంద కృష్ణ.. "మాదిగ ద్రోహి"

జాతి ఆత్మ గౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారు

షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు "ఎర్రోళ్ల జగన్" ధ్వజం

కొత్తూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

మాదిగల ప్రధాన శత్రువు బీజేపీనే అన్న మంద కృష్ణకు ఇప్పుడు ఆ పార్టీ ఎలా దోస్త్ అయిందని షాద్ నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఏర్పాటుచేసిన ఎస్సీ సెల్ సమావేశంలో ఎర్రోళ్ల జగన్ తో పాటు ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు నాగిళ్ల సాయిలు, కొందుర్గు మండల అధ్యక్షులు నరేందర్, కేశంపేట మండల అధ్యక్షుడు భాస్కర్, నందిగామ మండల అధ్యక్షుడు అంతయ్య, చౌదరి గూడెం మండల అధ్యక్షుడు రవికుమార్, పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ జాతి ఆత్మ గౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టిన మందకృష్ణ.. జాతి ద్రోహి అని మండిపడ్డారు. 'బీజేపీకి తాకట్టు పెట్టబడుతున్న మాదిగ జాతిని కాపాడుకుందాం' అని ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి అమ్ముడుపోయిన మందకృష్ణ అహంకారాన్ని దించి బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు కమిటీ వేస్తామన్న ప్రధాని మోదీ ప్రభుత్వం రాగానే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి పది సంవత్సరాలు దాటిన ముఖం చాటేసిన బిజెపికి మందకృష్ణ తొత్తుగా మారారని ఘాటుగా విమర్శించారు. వర్గీకరణ పై బిజెపి ఎన్నోసార్లు ప్రకటనలు చేసి మోసం చేసిందని అన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందే ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. వర్గీకరణ పేరుతో మాదిగలకు బిజెపి మోసం చేసిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మాదిగలను వర్గీకరణ పేరుతో మరోసారి మోసం చేసేందుకు ముందుకు వస్తోందని దీనిని మాదిగ బిడ్డలు ఎవరు నమ్మకూడదని పిలుపునిచ్చారు. బిజెపి రాబోయే ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ తెచ్చిన



రాజ్యాంగాన్ని మార్చడం ఖాయమని మాదిగలకు హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాబోయే రోజుల్లో సంకట పరిస్థితులు ఏర్పడతాయని బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ఈసారి దేశం సమైక్యత భావం కూడా దెబ్బతింటుందని అన్నారు. దేశ సామరసేతను కాపాడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అన్నారు. మాదిగ జాతిని అడ్డం పెట్టుకుని మందకృష్ణ ఎన్నికల్లో లబ్ధి పొందుతున్నాడని మాదిగ జాతి మందకృష్ణ వెనుక లేదని అన్నారు.

## చేవెళ్ల మేనిఫెస్టోను విడుదల చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):

చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన చేవెళ్ల ప్రాంతానికి ప్రత్యేకంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి శుక్రవారం విడుదల చేశారు. తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను సంకల్ప పత్రం పేరిట ప్రజల ముందుకు తీసుకొచ్చారు.

చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని బిజెపి కార్యాలయంలో ఆయన ఈ సంకల్ప పత్రాన్ని మీడియాకు వివరించారు. చేవెళ్లను దేశంలో అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. అత్యంత వైవిధ్యత కలిగిన చేవెళ్ల నియోజకవర్గంలో 29 లక్షల మంది విభిన్న కులాలు, మతాలు, భాషా బేధాలు కలిగిన వారు ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అనుగుణంగా తన సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎంపీగా ఈ ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం కల్పించడంతోపాటు ప్రైవేట్ స్కూలు, ఆసుపత్రిలో విషయంలో నియంత్రణ చర్యలు చేపడతానన్నారు. గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్ తీసుకొచ్చి అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. చేవెళ్ల ప్రాంత యువతను వేధిస్తున్న అతి ప్రధాన సమస్య నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. భారీ పెట్టుబడులు తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో శిక్షణను ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తానన్నారు. తమ గ్రామంలోనే ఉంటూ ఉపాధి పొందే అవకాశాన్ని ఇక్కడ యువకులకు అందిస్తానన్నారు. తాండూరు కందిపప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ తీసుకురావడంలో తానే ముఖ్య పాత్ర పోషించానని ఆయన చెప్పారు. స్థానికంగా పండే పంటలకు అధిక ధరలు దక్కేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన సంకల్ప పత్రంలో పేర్కొన్నారు. చేవెళ్లను నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిల్లెట్స్ హబ్ గా తీర్చి దిద్దుతానని ఆయన చెప్పారు.కేంద్ర నిధులతో పాలమూరు – రంగారెడ్డి చేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ నిధులతో కృష్ణాజిల్లాలను జూరాల నుండి నేరుగా



తాండూరు,వికారాబాద్ ప్రాంతాలకు మళ్లించేందుకు కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల పథకం రద్దు చేయడం ద్వారా వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మన ప్రాంతానికి ఎలాంటి లాభం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్లకు రక్షణ బీజేపీ తోనే.. బిజెపి మరోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి అన్న ప్రతిపక్షాల విమర్శలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిప్పి కొట్టారు. అంబేద్కర్ చెప్పిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కేవలం మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే ఎత్తివేస్తుందని.. వాటి ద్వారా ఓబిసి,ఎస్సీ,ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు. సంకల్ప పత్రం విడుదల కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అంజన్ కుమార్ గౌడ్,స్పోక్ పర్సన్స్ సునీత రెడ్డి, వీరేందర్ గౌడ్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజర్ల ప్రకాష్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజవర్ధన్ రెడ్డి,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి,బీజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో గుండు గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ,మియాపూర్ డివిజన్ మక్త విలేజ్ లో ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని , బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని గుండు గణేష్ ముదిరాజ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల పార్లమెంటులో బిజెపి జెండా ఎదురు వేయాలని ఆయన ఇంటింటి ప్రచారంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దోమ ఏఫ్రిల్ 26 ( ప్రజా జ్యోతి) :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 2000ు2001 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు దోమ సమీపంలో ఉన్న ఎస్ జి గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరికి విద్యను బోధించినటువంటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ బ్యాచికి సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా ఉపాధ్యాయులకు స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాదాపు 22 సంవత్సరాలు గడిచిన ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విధ్యార్థులు తమను గుర్తుంచుకొని ప్రత్యేకంగా ఆహ్వానం పలికి సన్మానించడం చాలా సంతోషపరిచిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో కొంతమంది ప్రభుత్వంలో కొంతమంది బిజినెస్ లో మరి కొంతమంది వివిధ రంగాల్లో స్థిరపడడం



చాలా గర్వంగా ఉందని వారు అన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తాము ఎంత ఎదుగుతున్న దానికి మూల కారణం చదువు చెప్పిన ఉపాధ్యాయులేనని వారు నేర్పిన క్రమశిక్షణ వల్లనే వివిధ స్థానాల్లో స్థిరపడడం జరిగిందని వారు చదివిన సమయంలో గడిచిన జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ ప్రమోద్ రెడ్డి, గోవింద్,శ్రీనివాస్,శ్రీనివాస్,గీత,భ్రమరాంబ, హుస్సేన్, శివశంకర్ మరియు ఆ బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి నీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

దోమ ఏఫ్రిల్ 26 ( ప్రజా జ్యోతి) :

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ ఖాజామియా మూడు రోజుల క్రితం రోడ్డు



ప్రమాదంలో చెయ్యి విరిగి,గాయాలతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అతని ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని అతని వైద్య ఖర్చుల కోసం భార్య బిస్మిల్లా కు ఆర్థిక సాయం అందించి,భరోసా ను కల్పించారు. ఈ కార్యక్రమంలో చాపలగూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ,శ్రీకాంత్, మహేందర్,రాములు,కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొత్తూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

కొత్తూరు రైల్వే బ్రిడ్జి సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్తూరు రైల్వే బ్రిడ్జి సమీపంలో ఉదయం దాదాపు 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి (42) రైలును గమనించకుండా రైలు పట్టాలు వెంబడి నడుచు కుంటూ వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని రైలు ఢీకొనగా అక్కడికక్కడే రైలు పట్టాలపై మృతి చెందాడు. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ మాస్టర్ పురుషోత్తం ఫిర్యాదు మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 9848090426 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. మృతుడు బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లాక్ టీ షర్టు కలిగి ఉన్నట్లు ఆయన అన్నారు. మృతుడు కొత్తూరు పారిశ్రామిక వాడలోని ఒక పరిశ్రమలు పనిచేసే కార్మికుడిగా ఉండవచ్చని ఆయన తెలిపారు. మృతదేహాన్ని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం తిరుమన్ దేవుని పల్లి (తంగేళ్లపల్లి) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ యువ నేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్.నవీన్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతో గ్రామస్తులు కలిసికట్టుగా దైవాత్మక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు రామకృష్ణ,తదితరుల స్థానికులు ఆయనను శాలువాతో సన్మానించారు.



# పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి : జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్




సమావేశమందిరం లో ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ తో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం , ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 962 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,9 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లు ప్రపోజల్ నిమిత్తం రాష్ట్ర ఎన్నికల అధికారి గారికి పంపడం జరిగినది. రెండవ రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా1162 ప్రిసైడింగ్ అధికారులు,1162 సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 2324 ఓపిఓలు ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి డిఐఓ సుశీల్ కుమార్, డిఎల్ఎంటి పి .సాయి కృష్ణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గెస్ట్ , కాంట్రాక్ట్ లెక్చరర్ల పరిశీలించిన పీఓ

భద్రాచలం , ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి: భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బీఈడీ కాలేజీ లో గెస్ట్ మరియు కాంట్రాక్ట్ లెక్చరర్లను అకాడమిక్ ఇయర్ వారి యొక్క పర్ఫార్మెన్స్ పై సమీక్ష. వారిని కొనసాగించడానికి డెమో ద్వారా వారి యొక్క బోధనను పరిశీలించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో బిఈడి కళాశాలలో పనిచేయుచున్న గెస్ట్ మరియు కాంట్రాక్టు లెక్చరర్ల డెమోను కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన పరిశీలించారు. బీఈడీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం లెక్చరర్లు విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఏ విధముగా విద్యార్థులకు బోధిస్తున్నది పరిశీలించడానికి సబ్జెక్టుల వారీగా ఒక్కొక్కరిని పిలిచి వారి యొక్క డెమోను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డీఈవో వెంకటేశ్వర చారి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంవో రమణయ్య ,ఏ టి డబ్ల్యూ నరసింహారావు, మరియు లెక్చరర్లు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. నగరంలోని అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టీబీపీఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఓ మంచి క్రికెటర్ నేనని , కాలేజ్ సమయంలో బాగా ఆడేవాడినని , హెచ్ సీ ఏ లో ప్యాటరన్ గా చేశానని గుర్తుచేశారు . 36 టీములతో ఆడించడం పట్ల నిర్వాహకులను అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ , నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి , నాయకులు యడ్లపల్లి సంతోష్ , బోజెడ్ల సత్యనారాయణ , లక్ష్మీ , కొప్పుల చంద్రశేఖర రావు , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ , మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కంకిపాటి శ్రీనివాసరావు , సయ్యద్ హుస్సేన్ , ఉపేందర్, నవీన్ , లక్ష్మణ్ , జహీర్ , ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# చెక్ పోస్ట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : రామ్ కుమార్ గోపాల్

భద్రాచలం , ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా



అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణాను అరికట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాంకుమార్ గోపాల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ రోడ్ లోని పోలీస్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ మరియు చర్ల రోడ్డులోని పోలీస్ చెక్ పోస్ట్, కూనవరం రోడ్డులోని ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్, బ్రిడ్జి సెంటర్లోని సరిహద్దు చెక్ పోస్ట్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల వద్ద పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని చెక్ చేయాలని,ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి రాష్ట్రంలోకి అక్రమంగా మద్యం మరియు డబ్బు రవాణా మరియు ఇతర బహుమతులను తరలిస్తే అరికట్టాలని అధికారులకు సూచించారు. అలాగే లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వ్యయ పరిశీలకుల బృందాలు పకడ్బందీగా



నమోదు చేయాలని, అన్ని బృందాలు సమన్వయంతో పనిచేయాలని డబ్బు, మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్య పరచాలని, అదేవిధంగా బ్యాంకు ఖాతాలను డిజిటల్ లావాదేవి లను తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు.

ర్యాలీలు, సమావేశాలు జరిగినప్పుడు తప్పనిసరిగా ముందుగా అనుమతి పొందిన వాహనాలను ప్రచారంలో ఉపయోగించాలని, ఎవరైతే అనుమతి తీసుకోకుండా ప్రచార వాహనాలు, సభలు, ర్యాలీలు నిర్వహిస్తే ఈసీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్ వేల్పుల శ్రీనివాసరావు, లైజనింగ్ ఆఫీసర్ పృధ్వీరాజ్ ,సిఐ సంజీవరావు, ఎఫ్ ఎస్ టి బృందం అధికారి మధు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం....

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేరుస్తుంది ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు..

భద్రాచలం , ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ, కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్నికల



ప్రచారంలో భాగంగా భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ..... గత పదిలుగా భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కొంటుపడిందని, మళ్లీ ఇంకో ఐదు ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కి పోకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతోనే భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలోచించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్నటువంటి పోరిక బలరాం నాయక్ ని కూడా అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు దీవించాలని,భద్రాచల నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారా, ఎమ్మెల్యే నిధులు,ఎంపీ నిధులు తెచ్చుకుని భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం ఉందని,ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు బట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రివర్యులుగా పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్నందున, వారి ముగ్గురు సహకారంతో భద్రాచలం నియోజకవర్గని వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని ఎన్నికల అయన ప్రచారంలో ప్రజలకు వివరించారు.

ప్రజలతో మాజీ గ్రంథాల చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... దక్షిణాయోధ్యగా పేరుగాంచినటువంటి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయాన్ని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ, పదియేలు తెలంగాణను పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ అభివృద్ధి పై ఆలోచన లేకుండా భద్రాచల రామాలయాన్ని విస్మరించారని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ భద్రాచల అభివృద్ధికి కట్టుబడి ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలాన్ని అభివృద్ధి చేసి తీరుతుందని,పోరిక బలరాం నాయక్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడం ద్వారా, తిరుమల తిరుపతి , యాదాద్రి తరహాలో గొప్ప ఆధ్యాత్మిక దేవాలయం లాగా రామాలయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,రాగం సుధాకర్, అలీ పాషా, నర్రా రాము,దుద్దుకూరు సాయిబాబా, గండేపల్లి హనుమంతరావు, ఎండి నవాబ్, అన్నెం రామిరెడ్డి,అన్నెం వెంకటేశ్వర రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,ఒంగోలు దేవకి, కట్టా కళ్యాణి, పద్మప్రియ, రూపా దేవి ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలు అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతనం 600 రూపాయలు, వెంటనే అమలు చేయాలి

## పని ప్రదేశంలో తేళ్లు, పాములు దర్శనం భయబ్రాంతులకు గురైన ఉపాధి కూలీలు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలి

## ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై పోరాటం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి



హనుమంతరావు అన్నారు. పని ప్రదేశంలో శుక్రవారం తేళ్లు, పాములు దర్శనమిచ్చాయని అన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. తక్షణమే టెంట్లు మెడికల్ కిట్లు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేయాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి ఈ విధంగా మాట్లాడుతూ ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికుల సమస్యలు మొదలు అని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి. వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి. ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 20లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 600రూపాయలు వేతనం ఇవ్వాలి. పని ప్రదేశంలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు, మజ్జిగ పాకెట్లు, మంచినీళ్లు టెంటు సౌకర్యం, వైద్య సౌకర్యం, సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు, పారలు, బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీవో అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఈఎస్ఐ, పిఆర్సి ని అమలు చేయాలని, 12000 రూపాయలు జీవన భృతి అమలు చేయాలని. మహిళలకు 2500 రూపాయలు వెంటనే బ్యాంకు ఖాతాలో వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల పిచ్చయ్య, అంగిరేకుల లింగయ్య, చింతల సోమమ్మ, అంగిరేకుల నాగమణి, దీకొండ రమదేవి, అంగిరేకుల ఉప్పమ్మ, పల్లె వెంకటమ్మ, అచ్చమ్మ, అంగిరేకుల గోపమ్మ, నిమ్మరబోయిన సుక్కమ్మ, ఆనగంటి కలమ్మ, ఆనగంటి బొందమ్మ, యాదగిరి, సుశీల, లోడిగా కలమ్మ, తురక వీరభద్ర, వల్లపు బిక్షం, అంగిరేకుల వెంకన్న, తురక లింగయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులను నిర్వర్తించాలి డా. సంజయ్ జి కోల్టే

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ






సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, నిఘా పకడ్బందీగా చేపట్టాలని, సీజర్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని ఆయన తెలిపారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా లు మాట్లాడుతూ, వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజర్ ల విషయంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 గురు సహాయ రిటర్నింగ్ అధికారులు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఉన్నట్లు తెలిపారు. అదనంగా ఇద్దరు సహాయ రిటర్నింగ్ అధికారులు గా డిఆర్డీఓ, జడ్పీ సిఇఓ లు ఉన్నారన్నారు. అందరు ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎంసిసి, బందోబస్తు, శిక్షణ, ఎక్సైజ్, ఏఎంఎఫ్, రవాణా, వ్యయ పర్యవేక్షణ, కంట్రోల్ రూం, సువిధ అనుమతులు, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మరియు క్రైస్తవులు ఓట్లకే తప్ప ఎన్నికల బరిలో నిలబడటానికి పనికిరారా....

## -కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప)...

ఖమ్మం ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) మాట్లాడారు . 70 మంది స్వతంత్ర అభ్యర్థులు ఈ లోకసభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం చాలా సంతోషకరంగా ఉందని గెలుపు ఓటమి అనేది ప్రజలే నిర్ణయిస్తారు . ఇన్ని సంవత్సరాలు కూడా అగ్రకులాలే పరిపాలించాయి . ఒకసారి బహుజనులకు అవకాశం ఇచ్చి చూడండి . బలం , ధనం , కులం కలిగిన వ్యక్తులే ఆ మూడు పార్టీలకు అవసరం . లోకసభ ఎన్నికలలో బిజెపి , బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాలకే అభ్యర్థులు అవకాశం ఇచ్చారు కానీ అన్నగారిన కులాలకు ఎందుకు అవకాశం ఇవ్వట్లేదు . దళిత బహుజనులు అంతే మీకు అంత చులకన ? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓట్ల వెయ్యడానికే తప్ప రాజకీయంలో పోటీ చేయడానికి పనికిరారా... ఇదెక్కడి న్యాయం ? ఓట్లు కూడా ఆ మూడు పార్టీలు ఆ సామాజిక వర్గాన్ని అడిగి వేసుకుంటే బాగుంటుంది కదా !దళిత ఓట్లు ఎందుకు . ఓట్లు మాయి సీట్లు మియా ? ఇప్పటికైనా దళిత బహుజన సోదరులారా మేల్కొండి . పార్టీలలో చాలాకాలం కష్టపడి పనిచేసిన వ్యక్తులు ఉ




న్నారు . వారిని వదిలేసి చుట్టం చూపుగా వచ్చే పోయే వారిని లోకసభ పోటీలలో ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించడం ఎంతవరకు కరెక్టు అనేది కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ ఆలోచించాలి . బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ చేసిన అభివృద్ధి ఏంటి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు . బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అన్నటం ఎంతవరకు కరెక్ట్ , క్రిస్టియన్లకు , ముస్లింసులకు ఓటు రద్దు చేస్తామంటరు అలాగే రిజర్వేషన్ తీసేస్తామంటారు ప్రధాని నరేంద్ర మోడీ దీనికి ఖమ్మం లోకసభ బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ వివరణ ఇవ్వాలి . కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు నందిని , రాయల్ నాగేశ్వరరావు , పొదిలా వీరయ్య లాంటి వారిని , సీనియర్ నాయకులను కాదని మరియు పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తులను కూడా కాదని కొత్తవరైన రామ సహాయం రఘురాంరెడ్డిని లోకసభ ఎంపీ అభ్యర్థిగా ఎన్నుకోవడం వెనక ఉద్దేశమేంటి . కులం పేరుతో , ప్రాంతీయ పేరుతో , మతం పేరుతో చేసే పార్టీలు పార్టీలే కాదు . ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించి పార్టీని చూసి కాదు వ్యక్తిని చూసి ఓట్టు వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) అన్నారు . ఈ కార్యక్రమంలో సి.ఎం.డి.ఎఫ్ నేత వేములపల్లి తిమోతి , బి.యం.పి జిల్లా అధ్యక్షుడు మట్టి తిమోతి , టి.వై జేఏసీ నేత స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు .

# లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు మరియు స్ట్రాంగ్ రూముల ఏర్పాటు పనులను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారులు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు పనులను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్ లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఇవిఎం ల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడ్లు, పార్కింగ్, మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు చేపట్టిన చర్యలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం ల భద్రతకు ర్యాక్ లను పరిశీలించి, ఆయా సెగ్మెంట్ల ఇవిఎం లు పట్టేంత సంఖ్యలో ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక్కో సెగ్నెంట కు ఒక్కో కలర్ కోడ్ పెట్టి, ఆ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇవిఎం రవాణా సిబ్బంది టీ షర్టులు అదే కలర్ లో ఉండి, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు వివరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, ఎస్ఇ ఆర్ అండ్ బి శ్యామ్ ప్రసాద్, ఎస్ఇ ట్రాన్స్కో సురేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ స్థలం విషయంలో నెలకొన్న వివాదం

## న్యాయం చేయండని బాధితుల వేడుకోలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ లోని గాగిలాపూర్ విలేజ్ లో ఓ ప్రైవేట్ స్థలంలో భూవివాదం నెలకొన్నది. వివరాల్లోకి వెళితే సర్వే నెంబర్ 235 లో ఏడు ఎకరాల 4 గుంటలు ఉండగా అందులో ప్రైవేట్ వ్యక్తుల నుండి 1989 లో






నాలుగు ఎకరాల భూమిని గాగిలాపూర్ కి చెందిన అన్నదమ్ములు మోర నరసింహులు. మోర గణేష్, మోర సాయిలు కొనుగోలు చేశారు ప్రస్తుతానికి వారి వారసులైనటువంటి నాగభూషణం, మోర ఉమాదేవి, సత్యనారాయణ ఈ భూమికి యజమానులు. విషయానికొస్తే వాటికి సంబంధించిన అన్ని దస్తావేజులు వారి దగ్గర ఉన్నప్పటికీ అధికారుల యొక్క అండదండలతో బాలాపూర్ విలేజ్ కి చెందిన అల్వాల్ రెడ్డి, ఎల్లారెడ్డి అనే వ్యక్తులు తమ భూములను ఆక్రమిస్తున్నారని వారికి అధికారులు అండగా నిలుస్తు తప్పుడు కేసులు బనాయించి తమను అరెస్టు చేస్తున్నారని అన్నారు. తాము 40 సంవత్సరాలు నుండి ఇక్కడ నివసిస్తున్నామని తమకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు. తమకు చెందిన భూములను కబ్జా చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు తగిన న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు.

# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్



వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్థూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# రెండోదశ పోలింగ్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది.

సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు. పాలక్కాడ్‌లోని ఒట్టపాలెంలో 68 ఏళ్ల ఓటరు ఓటు వేసిన తర్వాత కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా ఒట్టపాలెంలో శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. కోజికోడ్ టౌన్ బూత్ నంబర్ 16లో ఓ పార్టీ పోలింగ్ ఏజెంట్ అనీస్ అహ్మద్ (66) కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందాడు. కోజికోడ్‌లో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది.మలప్పురం జిల్లా తిరూర్‌లో,63 ఏళ్ల మదర్సా ఉపాధ్యాయుడు ఓటు వేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. శుక్రవారం తిరుర్‌లో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. అదేవిధంగా అలప్పుజా జిల్లా అంబలప్పుజాలో 76 ఏళ్ల వృద్ధుడు ఓటేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరణించాడు. అంబలప్పుజలో శుక్రవారం 33 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు రెండో విడత ముమ్మరంగా సాగుతోంది. 13 రాష్ట్రాలలో 88 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మధ్యాహ్నం 1గంటల వరకు సుమారు 35 శాతం



పోలింగ్ నమోదైంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. గతేడాది తీవ్రస్థాయి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అయిన మణిపూర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు. కేరళలోని అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల పక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరువనంత పురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. భాజపా బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి, కేంద్రమంత్రి, బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పూర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, భాజపా తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహా శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించు కున్నారు.

# అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు. తిరస్కరణకు గురైన లేదా అనర్హులైన అభ్యర్థుల వివరాలను జనరల్ ర్యాంకింగ్ జాబితాలో పొందుపరచలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 833 అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, సెప్టెంబరు 12న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 21 వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ ఉద్యోగాల భర్తీకి 2023 అక్టోబరు 18, 19, 20 తేదీల్లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), టెక్నికల్ ఆఫీసర్ (టీవో), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) ఉద్యోగాల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఇక మెకానికల్ విభాగానికి అక్టోబరు 26న పరీక్ష నిర్వహించారు. ఇకపోతే తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారమే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తేదీని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిప్రకారం జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు కూడా వచ్చే నెలాఖరులోగా విడుదల చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు.

# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామమన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా

# కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు. అంతేకాకుండా..'ముస్లీం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమానపరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ



మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? %+ఎవీజ% లో దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లీం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యి రేవంత్.. బీసీ సీట్లలో ముస్లీంలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీఠ వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు.. చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢిల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లీం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్స్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967